RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 9 ఆగస్ట్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:59

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట పేదలను దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**592 మంది అక్కచెల్లెళ్లకు ఈ ఇండ్లు రాఖీ కానుక**

**పట్టణ పేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు**

**కేసీఆర్ కుటుంబం కాసుల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలింది**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**వరంగల్ / హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:-** పేదలకు ఆరేళ్లకు పైగా డబుల్ బెడ్ ఇండ్ల ఆశలు చూపి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి వద్ద అక్రమ వసూళ్లు చేసి పేదలను దోచుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. రెండు ఎన్నికల్లో ఇవే ఇండ్లను చూపిస్తూ ఎవరికీ ఇవ్వలేదని, మూడోసారి కూడా మోసం చేయడానికి గత ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.

వరంగల్ జిల్లా హనుమకొండ బాల సముద్రం ప్రాంతంలో శుక్రవారం నాడు 592 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేసి మంత్రి పొంగులేటి దగ్గరుండి మరీ గృహ ప్రవేశాలు చేయించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేంద్రర్ రెడ్డి, నాగారాజు , మేయర్ గుండు సుధారాణి తదితరుల సమక్షంలో అత్యంత ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మాట్లాడారు.

పార్టీలకు అతీతంగా ఎంతో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు , కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇండ్లు మంజూరయ్యాయని ఆరోపించారు. గతంలో కట్టిన ఈ ఇండ్లను ఎందరో పేదలకు చూపించి అడ్డగోలుగా బి ఆర్ ఎస్ నేతలు వసూళ్లు చేసి ఎవరికీ ఒక్క ఇంటిని ఇవ్వలేదని ఆరోపించారు. అంతేగాక ఈ ఇండ్ల ఆశను చూపి ప్రతిసారి ఎన్నికల్లో లబ్దిపొందారని అయితే మూడో సారి వారి మోసాన్ని గమనించి పేదలు తగు బుద్ధి చెప్పారని అన్నారు.



గ్రామీణ ప్రాంతాల ప్రజలకే గాక పట్టణ పేదలకు గృహ వసతి కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ శ్రావణ మాస శుక్రవారం నాడు 592 మంది గృహ ప్రవేశాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఇండ్లు మహిళల పేరిటే మంజూరు చేశామని, ఒక రోజు ముందుగాను 592 మంది అక్కచెల్లెళ్లకు రాఖీ పౌర్ణమి కానుక అందినట్లయిందని మంత్రి అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం పేదల పక్షపాతిగా సంక్షేమం - అభివృద్ధి ప్రాతిపదికన ముందుకు సాగుతోందన్నారు. తాజాగా ఆరు లక్షలకు పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం , ఇప్పటికే దశల వారీగా ఆరు హామీలను అమలు చేస్తున్న విషయం గమనించాలని మంత్రి గారు కోరారు.

**కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్**

తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడిచేలా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తికి పాల్పడిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. వారి అవినీతి వల్లే కాళేశ్వరం కూలిందన్నారు. వేల కోట్ల రూపాయిలు కేసీఆర్ కుటుంబానికి చేరాయన్నారు. దోచుకున్నది దాచుకోవడానికే బి ఆర్ ఎస్ నాయకులు తిరిగి అధికార ప్రభుత్వంపై దాడికి దిగుతున్నారని విమర్శించారు. కాగా దేశంలో బీసీ కులగణన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ,42 శాతం బీసీ కోటా అమలు చేస్తామని తెలిపారు

## ఓటు హక్కు పై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తాం

### ఎన్నికల సంఘం ను హెచ్చరించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ




న్యూ డిల్లీ ఆగష్టు 8 భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు పై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం ను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరు లోని ఫ్రీడమ్ పార్క్ లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని, అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు

## హైదరాబాద్ లో వర్షాలతో తలెత్తే ఇబ్బందులు, వరద సమస్య పరిష్కారంపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఇందుకు సంబంధించి అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను తీసుకున్న సీఎం

నిన్న రాత్రి కురిసిన వర్షానికి హైదరాబాద్ నగరం అతలాకుతలమైన పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం

వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండటమే నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందన్న అధికారులు

ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్న సీఎం

హైదరాబాద్ నగరంలోని వరదనీరు మూసీని చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ప్రతీ చెరువు, నాలాలు, ఇతర కాలువలను మూసీకి అనుసంధానం చేయాలని సూచించిన సీఎం

చెరువులను పునరుద్ధరణ, నాలాలను వెడల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సీఎం

ఎక్కడ వర్షం పడినా నీరు చెరువుల్లోకి, నాలాల్లోకి, అటునుంచి మూసీలోకి చేరేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన సీఎం

భవిష్యత్ లో నగరంలో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనం అవసరమని గుర్తు చేసిన సీఎం

మూసీ పునరుజ్జీవనమే వరద సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం

మూసీ పునరుజ్జీవనంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం, ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని అభిప్రాయపడ్డ ముఖ్యమంత్రి ఆ దిశగా హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం

## బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి కేటీఆర్



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన అడ్డగోలు, చిల్లర ఆరోపణలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్

48 గంటల్లో క్షమాపణ చెప్పకుంటే కోర్టుకు ఈడుస్తానని హెచ్చరిక

ఫోన్ ట్యాపింగ్ అంశంపై నిరాధార ఆరోపణలు చేస్తూ అన్ని హద్దులు దాటిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు తీవ్ర స్థాయిలో స్పందించారు. మినిమం కామన్ సెన్స్ లేకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా, అసంబద్ధమైన, దిగజారుడు, థర్డ్‌క్లాస్ స్థాయి ఆరోపణలు చేయడం బండి సంజయ్ అలవాటుగా మార్చుకున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయాల్లో చవకబారు పబ్లిసిటీ కోసం, మీడియా దృష్టిని ఆకర్షించడానికే ఈ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారన్నారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు నిఘా వ్యవస్థల పనితీరు, విధానాలపై కనీస అవగాహన, పరిజ్ఞానం, ఇంగిత జ్ఞానం కూడా లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బాధ్యత గల పదవిలో ఉండి ఇంత బేస్‌లెస్ ఆరోపణలు చేయడం ఆయన అజ్ఞానం, నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. "కేంద్ర మంత్రిగా పనిచేయడం అంటే ఢిల్లీ బాసులకు చెప్పులు మోసినంత ఈజీ కాదని బండి సంజయ్ ఇప్పటికైనా గ్రహించాలి" అని ఎద్దేవా చేశారు.ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడిన ప్రతిసారి బండి సంజయ్ మరింత దిగజారుతున్నారని, తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. "రాజకీయాల్లో పెద్ద జోకర్‌గా మారిన బండి సంజయ్ మీడియా హెడ్లైన్ల కోసం, చీప్ పబ్లిసిటీ కోసం, వీధి నాటకాలు ఆడుతున్నాడు" అని ఘాటుగా విమర్శించారు.

48 గంటల గడువు %-% కోర్టుకిడుస్తామని హెచ్చరిక

బండి సంజయ్ ఆరోపణల్లో ఒక్క శాతం నిజం ఉన్నా నిరూపించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. తక్షణమే ఆ ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ చేసిన ఆరోపణల పైన లీగల్ నోటీసు పంపిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ డిమాండ్‌ను పట్టించుకోకపోతే, 48 గంటల గడువు తర్వాత కోర్టుకు ఈడుస్తానని హెచ్చరించారు.

ఫోన్ ట్యాపింగ్ అనే అంశం ఎంత సున్నితమైనదో, చట్టపరంగా ఎంత కఠినమైనదో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు తెలవకుండానే, కావాలనే వాస్తవాలను వక్రీకరిస్తూ, సాక్ష్యం లేకుండా ఆరోపణలు చేయడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. "తప్పుడు ఆరోపణలు, బజారు స్థాయి మాటలు, చవకబారు పబ్లిసిటీ కోసం చెప్పే అబద్ధాలు %-% ఇవన్నీ బండి సంజయ్ కు అలవాటు అయిన రాజకీయాలని, ఇక పైన ఇలాంటి చౌకబారు ఆరోపణలను సహించేది లేదని కేటీఆర్ ఘాటుగా హెచ్చరించారు

## తియాంజిన్ ఎస్‌సీఓ సమావేశానికి ప్రధాని మోదీకి స్వాగతం పలికిన చైనా




న్యూఢిల్లీ, ఆగస్ట్ 8(భారత్ సమాచార్)ఈ నెల చివర్లో చైనాలోని తియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (%హాజూ%) సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నడాన్ని చైనా స్వాగతిస్తున్నట్లు తెలిపింది. ఈ సదస్సు ఎస్?సీఓ సభ్యదేశాల మధ్య ఐక్యత, స్నేహం, ఫలవంతమైన సహకారానికి వేదికగా మారుతుందని ప్రకటించింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గుయో జియాకున్? మీడియా సమావేశంలో తెలిపారు.

ఎస్?సీఓ సదస్సు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1వరకు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్‌జిన్ నగరానికి చేరుకోనున్నారు. సెప్టెంబర్ 1న కూడా అక్కడే ఉండనున్నారు. సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశానికి ఎస్?సీఓ సభ్య దేశాల నాయకులు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రధానులు సహా 20కుపైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఎస్?సీఓ స్థాపన తర్వాత అతి పెద్ద సదస్సు ఇదే అవుతుందని చైనా ప్రకటించింది.

2019లో చివరిగా ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరిగ్గా ఇటీవలే కొంత పురోగతి కనిపిస్తోంది. ఇక గతేడాది రష్యా వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

చైనాలో ఈ ఏడాది జూన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రుల సదస్సుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కర దాడులను ప్రస్తావించకపోవడంపై తీవ్రంగా పరిగణించారు. ఉమ్మడి ప్రకటనపై సంతకం చేసేందుకు కూడా నిరాకరించారు. దీంతో ఎలాంటి ఉమ్మడి ప్రకటన లేకుండానే నాటి చర్చలు ముగిశాయి. అనంతరం జులైలో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాల్గొన్నారు.

మరోవైపు రష్యాతో ముడి చమురు ఒప్పందాల విషయంలో భారత్?పై సుంకాలు విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రానున్న రోజుల్లో మరిన్ని విధిస్తానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. అయితే,ఇదే సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ చైనా పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది

ప్రజాబలం

9 ఆగస్ట్ 2025 శనివారం

## తాత్వికుడు చిలుకూరి నారాయణరావు

దాదాపు 130 సంవత్సరాలు దత్తమండలాలు, సీడెడ్ జిల్లాలు అంటూ అవమాన కరంగా పిలుచుకునే ప్రాంతానికి రాయలసీమ అని గౌరవ ప్రదంగా పిలుచుకునే నామకరణం చేసింది చిలుకూరి నారాయణ రావు. 1946లో ఒక రేడియో ప్రసంగంలో చిలుకూరి నారాయణరావు తాను రాయలసీమ అన్న పేరును సూచించినందుకు గర్వపడు తున్నానని చెప్పుకోవటాన్ని ఎవరూ ఖండించలేదు. కాబట్టి ఈ పేరును చిలుకూరి నారాయణ రావే పునరుద్ధరించి ఉంటాడని భావిస్తున్నారు. 1800 సంవత్సరంలో నిజాం నవాబు ఎలుబడిలో ఉన్న నేటి సీమ ప్రాంతం సైనిక ఒప్పందంలో భాగంగా ఆంగ్లేయులకు నిజాము వదిలి వేయించు కున్నారు. అందుకే నాటి నుంచి సీడెడ్ జిల్లాలు అని పిలిచే వారు. సీడెడ్ అంటే అర్థం వదిలివేయించు కోవడం ఈ పేరు అవమానకరంగా ఉన్నదన్న పేరుతో ఆంగ్లేయులు దత్త మండలాలు అని కూడా పిలిచారు. ఇలా 1928 వరకు సాగింది. ఉత్తరాంధ్రకు చెందిన చిలుకూరి నారాయణరావు తెలుగు అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చేరారు. ఈ ప్రాంతంలోని గొప్పతనాన్ని పరిశీలించి, ఇంత గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతానికి అవమాన కరంగా సీడెడ్ , దత్తమండలాలు అని పిలవడం సరికాదని భావించారు. 1928 నవంబరులో ఆంధ్ర మహాసభలు నంద్యాలలో జరిగాయి. ఆ సభలలో సీమ నేతల కోరిక మేరకు 17,18 తేదీన దత్తమండలాల ప్రథమ మహాసభ కడప కోటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో చిలుకూరి నారాయణ రావు, ఘన చరిత్ర కలిగిన ఆ ప్రాంతానికి దత్త మండలం , సీడెడ్ జిల్లాలు అని పిలవడం సరికాదని శ్రీకృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతం కనుక రాయలసీమ అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆ సభలో పాల్గొన్న పప్పూరి రామాచార్యులు , నీలం సంజీవరెడ్డిలు బల పరచడంతో సభ ఆమోదించింది. నాటి నుంచి రాయలసీమగా మారింది.డా.చిలుకూరి నారాయణరావు (ఆగష్టు 9, 1889 – జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్ర కారులు, సంస్కృతాంధ్ర పండితులు. మద్రాసు విశ్వ విద్యాలయంలో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో పి.హెచ్.డి. చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఖురాన్ గ్రంథాన్ని అనువదించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు కావడం గమనార్హం. ఆయన విశాఖపట్నం జిల్లా, పొందూరు సమీపంలోని ఆనంద పురంలో 1889, ఆగష్టు 9 న జన్మించారు. తండ్రి భీమాచారి. తల్లి లక్ష్మమ్మ. మాతృభాష కన్నడం. ఆయన శ్రీకాకుళం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పర్లాకిమిడి, విజయనగరం లోని మహారాజా కళాశాలలో చదివి పట్టభద్రులయ్యారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు, కన్నడం భాషలలో ఎం.ఏ. పట్టా పొందారు. పదకొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి కొంతకాలం పాఠశాల పరీక్షకులుగా పనిచేశారు. తరువాత అనంతపురం దత్త మండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకులుగా చాలాకాలం పని చేశారు. ఆయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చే 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహోపాధ్యాయ' బిరుదును పొందారు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఆయనకు దక్కింది. చిలుకూరి నారాయణరావు గిడుగు రామ్మూర్తితో పాటు వ్యావహారిక భాషా ఉద్యమ ప్రచారానికి విశేష కృషి చేశారు. 1933 లో జరిగిన అభినవాంధ్ర కవిపండిత మహాసభ, నారాయణరావు అధ్యక్షతన ఆధునిక వ్యవహారిక భాషనే బోధన భాషగా ఉపయోగిం చాలని తీర్మానించింది. ఆలంకారికులు, వైయాకరణుల మధ్యలో తెలుగు కవులు నలిగి పోయారని భావించారు. అందుకే 1937లో వెలువ రించిన ఆంధ్ర భాషా చరిత్రను అప్పట్లోనే వాడుక భాషలో రాశారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో 1930 ఫిబ్రవరి ఆరోతేదీన తొలి సారిగా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. చేసిన పండితుడు ఆయనే. ఆయన 240 గ్రంథాలు వ్రాశారు. ఒకలక్షా యాభైవేల తెలుగు సామెతలు సేకరించారని చెపుతారు. నవ్య సాహిత్య పరిషత్తు తొలి అధ్యక్షునిగా పని చేశారు. శ్రీకృష్ణ దేవరాయ విద్యా పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలు ద్రావిడ భాషలని కాల్డ్ వెల్ పండితుని సిద్ధాంతంతో చిలుకూరి విభేదించారు. తమిళ, మలయాళ భాషలకు సన్నిహిత సంబంధం ఉంది, తెలుగు భాషకు తక్కిన ద్రావిడ భాషలతో సంబంధం లేదు, స్వతంత్రమైన స్థానం ఉందన్న గ్రియర్‌సన్ వాదనతో చిలుకూరి ఏకీభవించారు. తెలుగు లోకి ఖురాన్ గ్రంథాన్ని అనువ దించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు. మొదటి "తెలుగు కురాను" (1925), రెండవ ముద్రణ 1938 పీఠికలో ఆయన ఇలా అన్నాడు "ఎన్నియో సమయములందు హిందువులకు, ముస్లిములకు కలిగిన కలహముల వలన ఆపద రానున్నపుడు ఈ యాంధ్రానువాదము ఈ రెండు మతముల వారికిని సామరస్యమును కుదిరించినది. ఇదియే గ్రంథకర్తకును, గ్రంథ ప్రకాశకులకును బహుమానము". అని పేర్కొన్నారు.ఉమర్ ఖయ్యూమ్ వ్రాసిన రుబాయత్‌లను ముత్యాల సరములు అనే పేరుతో తెలుగులో వ్రాశారు. ఆయన1951, జూన్ 22 న పుట్ట కురుపు వ్యాధి వలన చెన్నైలో పరమ పదించారు.

# గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా తెలంగాణ

## ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి

**రాష్ట్రంలో "తోషిబా" రూ.347 కోట్ల పెట్టుబడి**

**రూ.177 కోట్లతో ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ**

**రూ.65 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్**

**రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ యూనిట్**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**






**సంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా రుద్రారం లోని తోషిబా ట్రాన్స్ మిషన్ %డ% డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణంలో రూ.347 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్, సర్జ్ అరెస్టేర్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ఆనతి కాలంలోనే తెలంగాణ తయారీ రంగంలో దేశానికి దిక్సూచిగా మారింది. 2024 -25 లో ఇండస్ట్రియల్ అవుట్ పుట్ రూ.2.77 లక్షల కోట్లు. ఇందులో 48 శాతం వాటా తయారీ రంగానిదే. 9 నెలల్లోనే రూ.లక్ష కోట్ల విలువైన మార్చండైజ్ ఎక్స్ పోర్ట్స్ రాష్ట్రం నుంచి జరిగాయి. జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు... లిలి

"2040 నాటికి దేశీయ విద్యుత్ డిమాండ్ రెట్టింపు అవుతుందని ఆర్థిక సర్వే(2024 - 25) లెక్క తేల్చింది. ఈ డిమాండ్ ను అందిపుచ్చుకొని రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. తెలంగాణ ను రెన్యువబుల్స్ ఇంజిన్ ఆఫ్ ఇండియా గా మార్చాలనే సంకల్పంతో క్లీన్ %డ% గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2025 ను తీసుకొచ్చాం. ఇప్పటికే క్లీన్ ఎనర్జీలో రూ.29వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగాం. 2030 నాటికి న్యూ రెన్యువబుల్ కెపాసిటీని 20వేల మెగా వాట్లకు పెంచేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం" అని చెప్పారు.

ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు... లిలి

"బ్యాటరీలు, పవర్ కాంపోనెంట్స్, స్మార్ట్ గ్రిడ్స్ తదితర రంగాల్లో తోషిబా లాంటి దిగ్గజ సంస్థలను తెలంగాణాకు ఆహ్వానించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ ఎనర్జీ ఎక్విప్ మెంట్ జోన్లు ఏర్పాటు చేయబోతున్నాం.

స్మార్ట్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం తోషిబా - తెలంగాణ ఆర్ అండ్ డీ హబ్ కు శ్రీకారం చుట్టబోతున్నాం.

క్లీన్ టెక్, సెమీ కండక్టర్స్, రోబోటిక్స్, అడ్వాన్స్ మాన్యుఫాక్చరింగ్ లో పెట్టుబడులకు తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

ఈ వేదిక ద్వారా జపాన్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నా" అని అన్నారు.

దుష్ప్రచారానికి ధీటైన సమాధానం తోషిబా... లిలిలి

"కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి మన యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో నే అంతర్జాతీయ, జాతీయ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటున్నాం. కానీ.. కొందరు కావాలని పని గట్టుకొని వాటిని ఉత్తుత్తి ఎంవోయూ లు అంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ విమర్శలకు ఈరోజు మేం కాదు, తోషిబా కంపెనీనే మీకు ధీటైన సమాధానం ఇస్తుంది. ఈ ఏప్రిల్ లో జపాన్ పర్యటనలో

రూ. 562 కోట్ల పెట్టుబడులకు సంబంధించి తోషిబా కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. బుల్లెట్ ట్రైన్ స్పీడ్ తో ఈరోజు రూ.177 కోట్లతో ఏర్పాటు చేయబోయే ఈహెచ్ వీ పవర్ ట్రాన్స్ఫార్మర్ల ప్లాంట్ విస్తరణ పనులకు భూమి పూజ నిర్వహించుకున్నాం. రూ.65 కోట్లతో ఏర్పాటు చేసిన స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సీ ఆర్ జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్,

రూ.105 కోట్లతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ సర్జ్ అరెస్టేర్ ను ప్రారంభించుకున్నాం. ఈ పెట్టుబడులతో ఎనర్జీ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకట స్వామి, ఐటీ శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, జపాన్ ఎంబసీ ఎకనామిక్ %డ% డెవలప్మెంట్ మంత్రి Kyoko Hokugo, తోషిబా కార్పొరేషన్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ Hiroshi Kaneta, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను డెరెక్టర్ సెకండరీ హెల్త్ గా త్వరలో అప్ గ్రేడ్ చేస్తాం :

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా .



అసోసియేట్ ప్రొఫెసర్స్ నుండి ప్రొఫెసర్స్ గా పదోన్నతులు కల్పించినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ల సంఘం ప్రతినిధులు .

తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో 1690 డాక్టర్ పోస్టుల భర్తీ కీ సానుకూలంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పందించారు .

డాక్టర్ల పోస్టుల భర్తీకీ తెలంగాణ మెడికల్ బోర్డు త్వరగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి దామోదర్ ఆదేశం.

డాక్టర్ల ఉద్యోగాల భర్తీలో వయోపరిమితి పెంపు పై నిబంధనలు రూపొందించటానికి కమిటీ నీ నియమిస్తాం. మంత్రి దామోదర్ రాజనర్సింహా .

TVVP లో క్యాడర్ స్ట్రెంత్ పెంపు పై కమిషనర్ డా . అజయ్ కుమార్ తో చర్చించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .

TGGDA డాక్టర్ల సంఘం ప్రతినిధులతో సంగారెడ్డి లోని తన నివాసం లో మంత్రి దామోదర్ రాజనర్సింహా సమావేశం .

డాక్టర్ల సమస్యల పై అసోసియేషన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి పై మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించారు .

ఈ సమావేశం లో తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్ల అసోసియేషన్ (TGGDA) అధ్యక్షులు డా . నరహరి , సెక్రెటరి జనరల్ డా . లాలు ప్రసాద్ , డా . రాహుఫ్ , డా . వినయ్ కుమార్ , డా . గోపాల్ , డా . క్రాంతి , డా . అశోక్ , డా . రామ్ సింగ్ లు పాల్గొన్నారు

## మద్దూరు మండలంలో

## జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్యా తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మీ ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టీ ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్షం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్- మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

# భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి

జమ్మూ కాశ్మీర్ చరిత్ర, సమస్యలపై చర్చించే 25 పుస్తకాల మీద అక్కడి లెఫ్టినెంట్ గవర్నరు మనోజ్ సిన్హా నిషేధం విధించటం భావప్రకటనా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి. తమకు నచ్చని అభిప్రాయాలు, సంఘటనలూ చరిత్రలో కనపడకూడదని, సంభాషణల్లో వినపడకూడదని భావించే నిరంకుశ ధోరణికి పరాకాష్ట. దాదాపు వందేళ్ల క్రితం ఆంధ్ర విశ్వవిద్యాలయం లైబ్రరీలో కమ్యూనిస్టు సాహిత్యాన్ని అధికారులు దాచేసే ప్రయత్నం చేయటాన్ని ఎద్దేవా చేస్తూ.. ప్రముఖ పరిశోధకుడు ఆరుద్ర 'సన్నికాలు దాచేస్తే పెళ్లాగిపోతుందా?' అని వ్యాఖ్యానించారు. అదే విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనే అబ్బూరి రామకృష్ణారావు అందించిన అభ్యుదయ రచయితల మేనిఫెస్టో చదివే శ్రీశ్రీ అరుణారుణ కిరణాల ఆగమనాన్ని ఆహ్వానిస్తూ 'మహా ప్రస్థానం' గీతాలు రాశాడు. దాచేస్తే, నిషేధిస్తే చరిత్ర నిరంకుశ పునాదుల కింద అణగిపోదు. ఆగిపోదు. ఆ పుస్తకాల్లో భావాలకు, నిజాలకు నికరమైన బలం ఉంటే అది అంతకంతై ప్రజ్వలిస్తుంది. అరచేత్తో సూర్యోదయాన్ని ఆపలేమన్న సార్వత్రిక సత్యాన్ని ప్రబోధిస్తుంది. ఈలోగా బయటపడేది నిషేధం నెపంతో భిన్నాభిప్రాయాల గొంతునొక్కే పాలకుల దుష్ట పన్నాగం, దుర్బుద్ధీ మాత్రమే! పుస్తకాలు నోరు తెరవని మహావక్తలు. రచయితలు తాము చెప్పదలుచుకున్న విషయాలను సోదాహరణంగా వివరించే ప్రయత్నం చేస్తారు. తమ రచనకు బలం చేకూర్చే సంఘటనలు, గణాంకాలు జోడిస్తారు. సృజనాత్మక సాహిత్యమైతే ఎంచుకున్న అంశం చుట్టూ కథాకథనాలు అందంగా అల్లుతారు. ఆయా పుస్తకాల్లోని మంచిచెడ్డలను గ్రహించటం, తమకున్న జ్ఞానంతో బేరీజు వేసుకోవటం పాఠకుల పని. ప్రజలకు నచ్చితే పుస్తకం వర్ధిల్లుతుంది. ఒప్పకపోతే మూలకు చేరుతుంది. ఆయా పుస్తకాల్లోని చరిత్రపైనో, సంఘటనలపైనో అభ్యంతరాలు, భిన్నాభిప్రాయాలు ఉంటే ఎవరైనా వ్యక్తం చేయొచ్చు. చర్చించవొచ్చు. తప్పొప్పులపై సోదాహరణంగా వివరించొచ్చు. ఇదంతా ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సిన ప్రక్రియ. ఒక సమాజంలోని మనుషులందరూ ఒకే రకమైన అభిప్రాయాలతో ఉండాల్సిన అవసరం లేదు. ఏది సత్యమో, ఏది అసత్యమో, ఏది అనుసరణీయమో, ఏది అభ్యంతరకరమో తేల్చాల్సింది వివేచనతో తర్కించే ప్రజలు తప్ప వేరెవరూ కాదు. కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలకు, ఆకాంక్షలకు వీసమెత్తు విలువ కూడా ఇవ్వకుండా ఆరేళ్ల క్రితం రాష్ట్ర హోదాను తెగనరికిన మోడీ సర్కారు – ఇప్పటికీ అదే ధోరణిని కొనసాగిస్తోంది. మోడీ తొలి మంత్రివర్గంలో రైల్వే శాఖ సహాయమంత్రిగా, తరువాత సమాచార శాఖ మంత్రిగా పనిచేసిన మనోజ్ సిన్హా 2020లో జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గిరీలో కుదిరారు. బిజెపి అజెండాకు అనుగుణంగా తరచూ నిర్ణయాలు గైకొంటారు. దానికి కొనసాగింపే ఈనెల ఐదో తేదీన 25 పుస్తకాలను నిషేధిస్తూ వెలువరించిన ఉత్తర్వు. ఎజి నూరాని, అరుంధతీరారు, అనురాధా బాసిన్, సుమత్రా బోస్ వంటి ప్రఖ్యాత రచయితల పుస్తకాలు ఈ నిషేధిత జాబితాలో ఉన్నాయి. ఈ అప్రజాస్వామిక నిర్ణయం రచయితలను, మేధావులను విస్మయానికి గురి చేసింది. సాహిత్య సాంస్కృతిక కళారంగాల మీద, పత్రికలూ పుస్తకాల మీదా నిషేధాలూ, నియంత్రణలు విధించటం బ్రిటీషు కాలంలో హెచ్చుగా సాగింది. మాలపల్లి నవల, మాకొద్దీ తెల్లదొరతనం గేయం వంటివి ఇలా నిషేధానికి గురైనవే! చిట్ట చివరికి ఏం జరిగింది? నియంత్రించాలనుకున్న పాలకులు పలాయనం చిత్తగించారు. ఆ నవల, పాట చరిత్రగానూ, స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిగానూ జన హృదయాల్లో మిగిలాయి. ప్రస్తుతం దేశంలో చరిత్ర, సాంస్కృతిక ప్రాంగణాలు విద్వేష విష బీజాలతో నింపబడుతున్న దృశ్యం దేశభక్తులను ఆందోళనకు గురి చేస్తోంది. విచ్ఛిన్నకర ఉద్దేశ్యాలతో ప్రజల సామరస్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని చెదరగొట్టే సంకుచిత భావవ్యాప్తి ఉధృతంగా సాగుతోంది. విజ్ఞత గల పాలకులు అలాంటి విద్వేష శక్తులను నియంత్రించాలి. సహనాన్ని, సంయమనాన్ని, సహోదర భావాన్ని, భిన్నాభిప్రాయాలను గౌరవించే జ్ఞానశీలతనీ పెంచే చర్యలను చేపట్టాలి. పుస్తకాలను నిషేధించడమంటే– రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనాస్వేచ్ఛను హరించటమే! తెలుసుకునే, చదువుకునే ప్రజల హక్కును నిరాకరించటమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చటమే! లెఫ్టినెంట్ గవర్నరు తన అర్థరహిత చర్యను ఉపసంహరించుకోవాలి.

# వైజాగ్ లో పేకాట క్వీన్స్

విశాఖపట్టణం, ఆగస్టు 8, కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం.

లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

విజయవాడ, ఆగస్టు 8, లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా..అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా..సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ..టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్‌ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరఫున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్ల ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్ అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు.టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

## తల్లి వివాహేతర బంధం... కొడుకు ఆత్మహత్య

అదిలాబాద్, ఆగస్టు 8, ఓ తల్లి చేసిన పాడు పనికి కన్న కొడుకు మనో వేదనకు గురయ్యాడు. తెలిసిన వారు సూటి పోటి మాటలతో మరింత బాధపెట్టడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుర్తించిన సోదరి తమ్ముడిని కాపాడుకునేందుకు హుటాహుటిన ఆస్పత్రికి తరలించింది.. కానీ ఎలాంటి లాభం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ ఆ యువకుడు తనువు చాలించాడు. చివరి నిమిషంలో తన చావుకు తన తల్లి , తల్లితో వివాహేతర సంబందం పెట్టుకున్న ఆ వ్యక్తే కారణం అంటూ తన ఆవేదనను చెప్పుకున్నాడు. ఈ మేరకు మరణ వాఙ్మూలం ఇచ్చి తుదిశ్వాస విడిచాడు. ఆ యువకుడి మృతిని జీర్ణించుకోలేని తోటి స్నేహితులు, కుటుంబ సభ్యులు అనుమానితుడి ఇంటిపై దాడికి దిగారు. ఇంటికి నిప్పటించి మృతదేహంతో ఆందోళన చేపట్టారు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లాలో చోటుచేసుకుంది.మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్యహత్యకు పాల్పడ్డాడు. తన తల్లి రాజేశ్వరి అదే గ్రామానికి చెందిన మూడపల్లి తిరుపతి అనే వ్యక్తితో వివాహేతర సంబందం పెట్టుకుందని.. ఈ విషయం తెలిసిన దగ్గరి బంధువులు ప్రశ్నించడంతో మనోవేదనకు గురైన అనిల్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన సోదరి అనిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అనిల్‌ను వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అనిల్ మృతి చెందాడు.చికిత్స పొందుతున్న చివరి సమయంలో తన ఆత్మహత్య యత్నానికి కారణం తన తల్లి రాజేశ్వరి, తిరుపతి లంటూ మరణ వాఙ్మూలం ఇచ్చాడు. అనిల్ మృతికి కారణమైన తిరుపతిని అరెస్ట్ చేయాలంటూ అతని కుటుంబ సభ్యులు, స్నేహితులు మృతదేహంతో తిరుపతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. అంతటితో ఆగకుండా తిరుపతి ఇంటి పై దాడిచేసి ఇంటికి నిప్పు పెట్టారు. ఈ ఘటనతో అలర్ట్ అయిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు. పోలీసులు నచ్చ చెప్పడంతో నాలుగు గంటల ఆందోళన అనంతరం మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

# ఫ్యాన్ గూటికి వర్మ నిజమెంత

కాకినాడ, ఆగస్టు 8, కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరఫున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది.పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వంతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం.వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు. జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు.మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో ఆధారం లేని వార్తలను ప్రచారం చేసి, వర్మ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# షర్మిళకు చెక్

## ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్



విజయవాడ, ఆగస్టు 8, ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలామంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్ లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

విజయవాడ, ఆగస్టు8, విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "ఆస్ట్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

# బీసీలపై ఒక్కసారి ప్రేమ...

హైదరాబాద్, ఆగస్టు , కుల రాజకీయాలు బాగా పెరిగిపోయాయి కాబట్టి ఓసీల్లో కూడా ఫలానా కులంవారి ఓట్లు ఎన్ని ఉన్నాయి, బీసీల్లో ఫలానా వర్గం వారి ఓట్లు ఎన్ని ఉన్నాయనే లెక్కలు బయటకు తీసిమరీ గెలుపు లెక్కలు వేసుకుంటారు నాయకులు. ఈ లెక్కలు ఎలా ఉన్నా.. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీసీలకు మెజార్టీ ఓట్లు ఉంటాయి. గంపగుత్తగా బీసీ ఓట్లు కొల్లగొడితే చాలు ఆ అభ్యర్థి విజయం గ్యారెంటీ. కానీ అది అసాధ్యం అని అందరికీ తెలుసు. అందుకే ఒక్కోసారి ఒక్కో రకంగా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. తెలంగాణలో బీసీ రాజకీయాలు.. తెలంగాణకు ఒక ఎస్సీని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని చెప్పి అప్పట్లో ఆ సామాజిక వర్గానికి మరింత దగ్గరయ్యారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కానీ పార్టీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఎన్ని పిల్లిమొగ్గలు వేశారో అందరికీ తెలుసు. ఇక అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఆ పార్టీ చేసింది శూన్యం అనే చెప్పాలి. కాంగ్రెస్ విషయానికొస్తే.. అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి అతి పెద్ద సాహసం చేసింది కాంగ్రెస్. అంతే కాదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి పంపించారు సీఎం రేవంత్ రెడ్డి. అక్కడితో కథ సుఖాంతం కాలేదు. ఆ రిజర్వేషన్లకు కేంద్రం మోకాలడ్డింది. దీంతో మళ్లీ గొడవ మొదలైంది. బీసీలకోసం పాటుపడేది మేమంటే మేమంటూ అన్ని పార్టీలూ చెప్పుకుంటున్నాయి. అదే సమయంలో బీసీలకు అన్యాయం చేస్తోంది మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు నేతలు. కాంగ్రెస్ పాత్ర ఏంటి..? బీసీ రిజర్వేషన్ బిల్లుని అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆ రిజర్వేషన్ పై రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే చట్టం చెల్లుబాటవుతుంది. కానీ రాష్ట్రపతి కేంద్రం అనుమతితోనే ఆ పనిచేయాలి, అంటే ఇక్కడ కేంద్రానికి బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచడం ఇష్టం లేదని చెప్పాలి. దీంతో కాంగ్రెస్ పోరుబాటకు సిద్ధమైంది. అవసరమైతే ఢిల్లీలో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈలోగా తెలంగాణలో స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో తమ పార్టీ తరపున బీసీలకు 42శాతం సీట్లు కేటాయించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. అదే జరిగితే, బీసీల ఓట్లు కాంగ్రెస్ వైపు మరలుతాయనడంలో సందేహం లేదు. బీజేపీ ఏమంటోంది? బీసీ బిల్లుని అడ్డుకుంటున్నారన్న అపవాదు బీజేపీపై ఉంది. అయితే తెలివిగా ఆ పార్టీ తప్పించుకోవాలని చూస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లు ప్రకారం 42 శాతంలో ముస్లింలకు 10శాతం రిజర్వేషన్లు కలిపే ఉన్నాయని, కేవలం బీసీలకు 32శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతాయని అంటున్నారు బీజేపీ నేతలు. అందుకే తాము ఆ బిల్లుని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేష్లు తీసేసి కేవలం బీసీలకే 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే వెంటనే ఆ బిల్లుకి ఆమోద ముద్ర వేయిస్తామని అంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం అంటున్న బీజేపీ, బీసీలపై ప్రేమ చూపిస్తున్నట్టుగా కలరింగ్ ఇస్తోంది. బీఆర్ఎస్ వాదన ఏంటి? బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో బీఆర్ఎస్ సందిగ్ధంలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, బీజేపీ బిల్లు ఆమోదానికి అడ్డుపడుతోందని అంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో బీసీ రిజర్వేషన్ గురించి ఎందుకు ఆలోచించలేదనే ప్రశ్న వస్తే మాత్రం సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతలు తడబడుతున్నారు. బీసీ గర్జన అంటూ హడావిడి చేశారు కానీ, చివరకు చప్పబడ్డారు. కొత్తగా కవిత బీసీ రాగం అందుకోవడం కూడా పరోక్షంగా బీఆర్ఎస్ ని ఇరుకునపెడుతోంది. బీఆర్ఎస్ 9 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహం ఊసే ఎత్తని కవిత, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ నాయకుల విగ్రహాలంటూ హడావిడి చేయడం హాస్యాస్పదంగా మారింది. ఇక బీసీ బిల్లు విషయంలో కవిత కాంగ్రెస్ ని సమర్థిస్తున్నా.. అది చట్టంగా మారకపోవడంలో ఆ పార్టీ ఉదాసీనత కూడా ఉందని అంటోంది. మూడు పార్టీల్లో ఎవరికి బీసీలపై ఎక్కువ ప్రేమ ఉంది, ఎవరిది కపట ప్రేమ అని చెప్పడం కాస్త కష్టమే. కానీ అన్ని పార్టీలకు బీసీల ఓట్లు మాత్రం కావాలి, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించాలి అని ఉంటుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ ముందడుగు వేయడం మిగతా పార్టీలకు ఇబ్బందిగా మారింది. బీసీ బిల్లు చట్టంగా మారితే కచ్చితంగా అది కాంగ్రెస్ ఘనతే అవుతుంది. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ అన్నీ తానై చేసినా.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఇటు ఏపీలో పార్టీ పూర్తిగా శవాసనం నుంచి కదలనంటోంది. బీసీ బిల్లు విషయంలో అయినా క్రెడిట్ తీసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందో లేక వెనకబడుతుందో చూడాలి.

# బీసీ రిజర్వేషన్ పై మాటల యుద్ధం

హైదరాబాద్, ఆగస్టు 8, బీసీ రిజర్వేషన్ల వ్యవహారం తెలంగాణలో పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్– బీజేపీ మధ్య సవాల్ ప్రతిసవాల్‌లు సాగుతున్నాయి. ఢిల్లీ కేంద్రంగా ధర్నా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాషాయ నేతలు మండిపడుతున్నారు. రాహుల్ ప్రధానమంత్రి కాలేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పదవి ఊడటం ఖాయమని అంటున్నారు. ఈ క్రమంలోనే కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. ముస్లింలకు ఇచ్చిన పది శాతం రిజర్వేషన్ తీసేసి బిల్లు పంపిస్తే ఆమోదింపజేసేందుకు తాను చొరవ తీసుకుంటానని అన్నారు. ఆ పని చేస్తే తానే రాష్ట్రపతి, ప్రధానమంత్రితో సమావేశమై వారిని ఒప్పిస్తానని అన్నారు. అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీలు బీసీలు ఎలా అవుతారని వాళ్లను బీసీల్లో చేర్చడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంలో రేవంత్ సర్కారు పునరాలోచించాలని సూచించారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఇప్పుడు తప్పును బీజేపీ, కేంద్రంపై నెట్టేందుకు రేవంత్ సర్కారు ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారంలోకి వచ్చిందేకు అమలు కాలని హామీలు ఇచ్చారని ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని అంటున్నారు. వాటిని సరిగా చేయలేకపోయారని ఇప్పుడు బీసీ రిజర్వేషన్ విషయంలో అదే మోసం కంటిన్యూ చేస్తున్నారని అన్నారు. డిక్లరేషన్‌ల పేరుతో ఊదరగొట్టిన కాంగ్రెస్ ఇప్పుడు ఏ వర్గానికి న్యాయం చేయలేదని ఆరోపించారు. చేసిన మోసాలు అన్నింటికీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీయే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో ధర్నా పెట్టి బీసీ రిజర్వేషన్‌పై మాట్లాడుకుండ గాంధీ కుటుంబం గొప్పలు, ప్రతిపక్షాలు, కేంద్రంపై విమర్శలు చేశారని అన్నారు. ఇలాంటి చిత్తశుద్ధి లేకుండా చేసే డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని అభిప్రాయపడ్డారు.బీసీ రిజర్వేషన్ అంశంలో కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. తమ చిత్తశుద్ధిని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేసిన రేవంత్ రెడ్డి తమ కమింట్‌మెంట్ నిరూపించుకున్నామని తెలిపారు. ఢిల్లీ ధర్నాతో గట్టిగానే వాయిస్ వినిపించామన్నారు. ఇప్పుడు బంతి మోదీ కోర్టులో ఉందని వివరించారు. రాష్ట్రపతికి రాజకీయాలతో సంబంధం లేదని చెప్పిన రేవంత్ రెడ్డి.... రాష్ట్రపతి మోదీ చేతుల్లో ఉన్నారా అని బీజేపీ నేతలు చెప్పాలని సెటైర్లు వేశారు.

# నీట మునిగిన నగరం

హైదరాబాద్, ఆగస్టు 8, కుండపోత వర్షానికి హైదరాబాద్ ఆగమైంది. రాత్రంతా పడుతున్న వాన జనాలను టెన్షన్ పెట్టించింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్టుగా క్లౌడ్ బరస్ట్ అయినట్టుగా మేగమంతా వచ్చి భాగ్యనగరంపై పడింది. సాయంత్రం ఇళ్లకు బయల్దేరే ఉద్యోగులు, శ్రావణ శుక్రవారం పూజల కోసం సామాగ్రి కొనుక్కునేందుకు బయటకు వచ్చిన వారంతా తడిసి ముద్దై దారులు వెతుక్కొని ఇంటికి చేరారు. రికార్డు స్థాయిలో కురిసిన వాన భయపెట్టిందిఉదయం ఉక్కపోతతో అల్లాడిపోయిన జనం సాయంత్రానికి వాతావరణం చల్లబడటంతో కాస్త ఉపశమనం పొందారు. అయితే వాన ముంచెత్తుతుందని వారు అనుకోలేదు. ప్రశాంతంగా చల్లగాలిలో ఇంటికి బయల్దేరారు. నాలుగు చినుకులు పడేలోపు ఇంటికి చేరుకుందామని కొందరు, అలాషికారుకు వెళ్లిన వాళ్లు మరికొందరు, ఇలా వివిధ కారణాలతో వెళ్లిన వాళ్లంతా టెన్షన్ పడేలా వాన దంచి కొట్టింది. ఈ రాత్రికి ఇంటికి చేరుకోగలమా అనేలా కమ్మేసింది. ఊపిరి తీసుకునే ఛాన్స్ కూడా అన్ని ప్రాంతాలను కుమ్మిపడేసింది.కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిపోయాయని సాధారణంగా చెప్పుకుంటారు. కానీ ఈసారి అన్ని ప్రాంతాలు నీట మునిగాయి. అపార్ట్‌మెంట్‌లలోకి నీరు వచ్చి చేరింది. ఆఫీసుల్లోకి నీరు వచ్చింది. లిఫ్టుల్లోకి కూడా వరద నీరు చేరింది. ఈ ప్రాంతం ఆ ప్రాంతం అని తేడా లేకుండా ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ఎక్కడ చూసిన ముంపు సీన్లు కనిపిస్తున్నాయి.అపార్ట్మెంట్‌లలోకి వరద నీరు చేరడంతో కార్లు, ఇతర వాహనాలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. వ్యక్తులు కూడా కొట్టుకుపోయారు. బయటకు వెళ్లిన వాళ్లంతా అతి కష్టమ్మీద ఇంటికి చేరుకున్నారు. ఓలా ఉబర్‌లో వాహనాలు కూడా బుక్ కాలేదు. ఇంటికి చేరే దారి నడుచుకుంటూనే వర్షం లో తడుస్తూ చేరుకున్నారు.వర్షం ధారళంగా కురిసింది రెండు గంటలే కానీ దాని ప్రభావం మాత్రం రాత్రంతా ఉంది. ఆ తర్వాత కూడా వాన తెలిపిరి ఇవ్వలేదు. జల్లుల రూపంలో పడుతూనే ఉంది.

# రిజర్వేషన్లు లేకుండానే స్థానిక ఎన్నికలు

హైదరాబాద్, ఆగస్టు 8, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని కోర్టు డెడ్ లైన్ పెట్టింది. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకు వచ్చిన రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ ఆమోదం పొందలేదు. ఢిల్లీలో ధర్నా చేసిన సీఎం రేవంత్ ప్రధానిగా రాహుల్ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం కోటా ఇస్తామని ప్రకటించారు. అంటే ఇప్పుడు.. రిజర్వేషన్లకు అవకాశం లేదని ప్రభుత్వం కూడా నిర్ణయానికి వచ్చినట్లే అనుకోవచ్చు. మరి ఇప్పుడు స్థానిక ఎన్నికల విషయంలో సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్రపతి నుండి ఎలాంటి స్పందన లేనందున సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సీఎం రేవంత్ అంటున్నారు. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే.. ఇక్కడి వరకు వచ్చామమని.. ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు ఆప్షన్లు ఉన్నాయని రేవంత్ అంటున్నారు. అందులో ఒకటి కేంద్రం ఆమోదం తెలిపే వరకు వేచి చూడాలి. ఇప్పుడల్లా ఆమోదిస్తారన్న నమ్మకం లేదు.

స్థానిక ఎన్నికలు నిర్వహించి తీరాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో ఇక జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లడం. అయితే జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్తే.. అది న్యాయపరమైన వివాదాల్లో ఇరుక్కుంటుంది.

దీని వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమవుతాయి. మూడో ఆప్షన్ గా 42 శాతం బీసీలుక రిజర్వేషన్ పార్టీ పరంగా ఇచ్చి ఎన్నికలకు వెళ్ళడమని రేవంత్ అన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చి ఎన్నికలకు ఎవరైనా కోర్టుకు పోతే స్టే ఇస్తుంది. రిజర్వేషన్ గురించి అబద్ధపు హామీలు ఇచ్చి నేను ఎన్నికలకి నేను పోలేనన్నారు. సెప్టెంబర్ 30 కల్లా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి కోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో ఎలా ముందుకు వెళ్ళాలన్నదానిపై చర్చిస్తున్నామన్నారు. తొందరలోనే ఖంఅ సమావేశం ఏర్పాటు చేస్తాం చర్చ చేస్తామని.. గ్రామాల్లో ఎలా ఉంది పరిస్థితి అనేది అడిగి తెలుసుకుంటామంటున్నారు.

ఇప్పటికే స్థానిక సంస్థలకు కేంద్రం నుండి వచ్చే నిధులు ఆగిపోయాయాని రేవంత్ అన్నారు. జంతర్ మంతర్ లో నిన్నటి దీక్ష మా నిరసన దేశవ్యాప్తంగా తెలంగాణ బిసి రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటం తెలియాలి అనే చేశామన్నారు. రాహుల్ గాంధీ శిబు సోరేన్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్ళడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ రాలేదు అని ప్రతిపక్షాలు చేసే వ్యాఖ్యలు తాను పట్టించుకోనని తేల్చేశారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడానికి ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు ఉండవు.కానీ పాత కోటాతోనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. దాని వల్ల విపక్షాలు ఎదురుదాడి చేయడానికి అవకాశం ఉంది.

# పెనాల్టీలు కాదు..బహూమతులు

కరీంనగర్, ఆగస్టు 8, వాహనం నడిపే వారైనా ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుంది. లేదంటే భారీగా జరిమానాలు విధిస్తారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే.. మీ జేబులు గుల్ల కావాల్సిందే. అయితే ఇక్కడ జరిమానాలు ఒక్కటే చెల్లిస్తే సరిపోతుంది అనుకుంటే పొరపాటే.. చాలా మంది కూడా ఇలానే ఆలోచిస్తారు. అయితే హెల్మెట్ లేకుండా వాహనం నడిపే సమయంలో పొరపాటున ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. అప్పుడు ఎంత జరిమానా చెల్లించినా ప్రాణాలు తిరిగి రావు. వీటి అవసరంపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలతో పాటు.. హెల్మెట్ ధరించిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ద్వి చక్ర వాహనం నడిపిన వారు ఎవరైనా హెల్మెట్ పెట్టుకోవాల్సిందే. ఇలా చేయని వారికి జరిమానాలు విధించడం జరుగుతుంది. అయితే కొంతమంది వీటిని ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే వాడుతున్నారు. దీని వల్ల ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. ఇటువంటి ఘటనలు ఇటీవల హైదరాబాద్‌తో పాటు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చోటు చేసుకుంటున్నాయి. అయితే.. హెల్మెట్ ధరించడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. అంతే కాకుండా.. హెల్మెట్ పెట్టుకొని డ్రైవింగ్ చేసిన వారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. తాజాగా ఇలా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలు పంపిణీ చేశారు. రామగుండం ట్రాఫిక్ పోలీసుల వెరైటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఈరోజు వినూత్న కార్యక్రమానికి ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం చుట్టారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపిన మహిళలకు ట్రాఫిక్ పోలీసులు చీరలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో అధికంగా రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. అయితే మనం అజాగ్రత్తగా నడిపినట్లు అయితే మనతోపాటు రోడ్డుపై నడిచేవారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ క్రాసింగ్ చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. పలుమార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించడం వల్ల అకస్మాత్తుగా ప్రమాదం సంభవించినా.. తలకు ఎలాంటి గాయం కాకుండా.. ప్రాణాలను నిలుపుకోవచ్చన్నవారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయినట్లు రిపోర్ట్స్ తెలుపుతున్నట్లు తెలియజేశారు.ఆగస్టు 1వ తేదీ నుంచి మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ జిల్లాలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని.. హెల్మెట్ పెట్టుకోని వారికి పెట్రోల్ బంద్ చేయాలని ఆ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇలా దేశవ్యాప్తంగా కూడా హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో ఇలాంటి కార్యక్రమాల ద్వారా తెలియజేస్తున్నారు.

# గ్రీన్ చానల్, అంబులెన్స్, కోసం సిగ్నలింగ్

హైదరాబాద్, ఆగస్టు 8, హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని దష్టిలో పెట్టుకుని... అంబులెన్సులు, అత్యవసర సేవలు, ప్రముఖుల వాహనాల కోసం ప్రత్యేక సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. ఆయా వాహనాలు సిగ్నల్‌కి సమీపింలోకి రాగానే.. ఆటోమేటిక్‌గా గ్రీన్ సిగ్నల్ పడేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నూతన విధానం వల్ల సీఎం, మంత్రులు, గ్రీన్ చానెల్ వాహనాలు ట్రాఫిక్‌లో ఇరుకోక్కుండా వేగంగా వెళ్లిపోవచ్చని చెబుతున్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లకు ఈ నూతన విధానం ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీ గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. ఉదయం 7 గంటల ప్రాంతం నుంచి రాత్రి 9 గంటల వరకు కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. సీఎం, మంత్రులు వంటి ప్రముఖులు వస్తుంటే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్‌ను ఆపేసి.. వారికి దారి ఇస్తారు. అదే అంబులెన్స్‌లు వస్తే.. ట్రాఫిక్ వాళ్లు రూట్ క్లియర్ చేయరు.. జనాలు కూడా మాకేంటి.. మేం ముందుగా వెళ్లాలి అన్నట్లు అలానే ఉంటారుమనం చేసే చిన్న ఆలస్యం.. అంబులెన్స్‌లో ఉన్న వారి ప్రాణాలకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉంది. అయితే అంబులెన్స్‌లకు దారి ఇవ్వడం అనే అంశంపై చాలా మంది వాటికి ప్రత్యేకంగా రోడ్డు లేదా.. సైరన్ సౌండ్ విని.. అవి వెళ్లడానికి అనుమతిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతుంటారు. ఇక తాజాగా గ్రేటర్ అధికారులు కూడా ఇదే ఆలోచన అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.గ్రీన్ చానల్, అంబులెన్స్ , అత్యవసర సేవలు అలానే ప్రముఖుల వాహనాల కోసం జీహెచ్ఎంసీ అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావడానికి కసరత్తు ప్రారంభించింది. ఈ వెహికల్స్ ప్రాధాన్య క్రమంలో మానవ ప్రమేయం లేకుండానే కూడళ్ల వద్ద నిలిచిపోకుండా.. ముందుకు సాగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక మార్పులకు శ్రీకారం చుడుతున్నారు. త్వరలో ప్రకటించనున్న టెండర్ నోటిఫికేషన్లో ఈ ప్రత్యేక సదుపాయం కల్పించాలని భావిస్తున్నారు.హైదరాబాద్ పరిధిలోని సిగ్నళ్ల నిర్వహణ కాంట్రాక్టు గడువు సెప్టెంబరు 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త సిగ్నళ్ల ఏర్పాటుతో పాటుగా ఉన్న వాటి నిర్వహణ కోసం త్వరలో టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఒక్కో సారి 25 చొప్పున 50 కొత్త సిగ్నళ్లను ఏర్పాటు చేయడమే కాక.. ఇప్పటికే ఉన్న 404 సిగ్నళ్ల నాలుగేళ్ల నిర్వహణకు రూ.70 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు పర్యవేక్షణ యూనిట్ (పీఎంయూ) ఏర్పాటుకు సంబంధించి బుధవారం జీహెచ్ఎంసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు ఆసక్తి ఉన్న సంస్థలు తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది.నూతనంగా ప్రవేశపెట్టబోయే సిగ్నలింగ్ వ్యవస్థలో అంబులెన్స్‌లను, అత్యసవర సేవలందించే, ప్రముఖుల కాన్వాయ్‌లు వచ్చే సమయంలో గ్రీన్ సిగ్నల్ దానంతట అది పడేలా నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఇందుకోసం ఆయా వాహనం/ వాహనాల నంబర్లు, ఏ మార్గంలో వెళ్తాయన్నదానికి సంబంధించిన సమాచారాన్ని బయలుదేరడానికి ముందే ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అందించాలి. అప్పుడు వారుఈ వివరాలను ఐసీసీసీకి పంపుతారు. సదరు వాహనాలు సిగ్నల్‌కి 25 మీటర్ల దూరంలో ఉన్నప్పుడే సెన్సార్ గుర్తించి.. అవి ముందుకు వెళ్లిపోయేలా గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. ఇందు కోసం ఐసీసీసీలో టెక్నికల్ సిబ్బంది ప్రోగ్రామింగ్ చేస్తారని ఓ అధికారి తెలిపారు.

# భారత్ పైనే ఎందుకు కోపం

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. దీంతో ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతో కలిపి మొత్తం సుంకాలు 50 శాతం కానున్నాయి.

అదనపు సుంకాలకు ఆదేశాలిస్తూ, "భారత ప్రభుత్వం ఇప్పటికీ రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది"అని వైట్‌హౌస్ పేర్కొంది. అందుకే అదనపు సుంకాలు విధించినట్లు తెలిపింది.ఈ అదనపు సుంకాలు ఆగస్ట్ 27 నుంచి అమల్లోకి వస్తాయి.రష్యా నుంచి చమురు కొనుగోళ్లలో భారత్ కంటే చైనా ముందున్నప్పటికీ, ప్రత్యేకంగా భారత్‌నే అమెరికా ఎందుకు లక్ష్యం చేసుకుందనేదే ఇక్కడి ప్రశ్న. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహానికి ఇతర అనేక కారణాలున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సమూహం బ్రిక్స్. ఇందులో భారత్, చైనా, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇరాన్, ఇథియోపియా, ఇండోనేషియా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ భాగస్వాములుగా ఉన్నాయి.ఈ దేశాలన్నీ డాలర్‌పై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయి. అది అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మింగుడుపడడం లేదు. బ్రిక్స్ దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామంటూ ఎప్పటికప్పుడు బెదిరిస్తూ వస్తున్నారు.బ్రిక్స్ దేశాలు తమ సొంత కరెన్సీని తీసుకొస్తే, అమెరికాతో వాణిజ్యానికి వీడ్కోలు పలికేందుకు కూడా సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన నాటి నుంచి చమురును రూబుల్స్(రష్యన్ కరెన్సీ)లో చైనా కొనుగోలు చేస్తోంది .యూఎస్ కాంగ్రెషనల్ రీసర్చ్ సర్వీస్ ప్రకారం, 2022లో అంతర్జాతీయ వాణిజ్యంలో దాదాపు సగభాగం అమెరికన్ డాలర్లలోనే జరిగింది.

డాలర్ ద్వారానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికా ఆధిపత్యం చెలాయిస్తోంది.ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్నేషనల్ బిజినెస్ అండ్ జియోపాలిటిక్స్ ప్రొఫెసర్ ఫైసల్ అహ్మద్, బ్రిక్స్ అంతకంతకూ విస్తరిస్తోందని భావిస్తున్నారు.ఇప్పుడు ఇరాన్ కూడా ఇందులో భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ దేశాల మధ్య స్థానిక కరెన్సీ గురించి చర్చ జరుగుతోంది. దాని గురించే అమెరికా భయపడుతోంది. వీళ్లు బలంగా ఉంటే డాలర్ బలహీనమవుతుంది. మరిన్ని సుంకాలు విధిస్తే, ఆర్థిక వ్యవస్థకు హాని కలుగుతుంది. అప్పుడు అమెరికా ఆధిపత్యం అలాగే కొనసాగుతుంది" అని ఆయన అన్నారు.మరోవైపు, థింక్ ట్యాంక్ అయిన గేట్‌వే హౌస్‌లో ఫెలోగా ఉన్న నైనిమా బసు "బ్రిక్స్‌లోని ఇతర దేశాలు చాలా మార్పులు తీసుకురావాలనుకుంటున్నాయి, కానీ భారత్ అలసత్వ వైఖరి కారణంగా వారు అలా చేయలేకపోతున్నారు. అమెరికాతో సంబంధాల కారణంగా భారత్ బ్రిక్స్‌ను బలహీనపరుస్తోందని పదేపదే ఆరోపణలు ఎదుర్కొంటోంది" అన్నారు.

"అమెరికాపై కేవలం భారత్ ఒక్కటే కాదు, ఇతర బ్రిక్స్ దేశాలు కూడా ఆధారపడ్డాయి. అయినా, అమెరికా నుంచి భారత్ ఇలాంటి సుంకాలను ఎదుర్కొంటోంది" అని తెలిపారు.

అమెరికా చాలా ఏళ్లుగా భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. అధ్యక్షుడు ట్రంప్ మొదటి పదవీకాలంలోనూ ఈ ప్రయత్నాలు జరిగాయి,

కానీ ఫలించలేదు.వాణిజ్య ఒప్పందం అమెరికాకు భారత మార్కెట్లను తెరుస్తుందని ట్రంప్ విశ్వసిస్తున్నారు, కానీ కొన్ని అంశాలపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.భారత్, అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం దాదాపు 8 బిలియన్ డాలర్లు(అంటే సుమారు 70 వేల కోట్ల రూపాయలు). భారత్ బియ్యం, సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేస్తుంది. అమెరికా నుంచి డ్రైఫ్రూట్స్, యాపిల్స్, పప్పుధాన్యాలను దిగుమతి చేసుకుంటోంది.అమెరికాకు రాయితీలు కల్పిస్తే, ఇప్పుడున్న మాదిరిగా ఎం.ఎస్.పీ (కనీస మద్దతు ధర)కు రైతుల వద్ద నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేయలేమని, ఇది దేశంలో పెద్ద సమస్యగా మారొచ్చని నిపుణులు భావిస్తున్నారు.షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్ట్ 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ ఈ పర్యటన జరగనుంది.గతేడాది అక్టోబర్‌లో, రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ అయ్యారు.2025 జూన్‌లో, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా బీజింగ్‌లో పర్యటించారు. ఆ తర్వాత విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్ కూడా చైనా వెళ్లారు.భారత్, చైనా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని జామియా మిలియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ విభాగ ప్రొఫెసర్ రేష్మీ కాజీ అన్నారు."ఏదైనా దేశం అమెరికాను సవాల్ చేస్తోందంటే, అది చైనానే. ఒకప్పుడు ఈ ప్లేస్‌లో రష్యా ఉండేది. కానీ ఇప్పుడు చైనాతోనే అమెరికాకు అతిపెద్ద ముప్పు. చైనాను ఎదుర్కోవాలంటే అమెరికాకు భారత్ అవసరం."""భారత్, చైనా మధ్య కైలాష్ మానసరోవర్ యాత్ర మళ్లీ మొదలైంది. ప్రధాని మోదీ చైనా పర్యటన తర్వాత, బీజింగ్ – ఢిల్లీ మధ్య ప్రత్యక్ష విమాన సర్వీస్ కూడా ప్రారంభం కావొచ్చని అనుకుంటున్నా. చైనా ఎప్పటి నుంచో ఇది కోరుతోంది. రానున్న రోజుల్లో వీసా పరిమితులను కూడా ఎత్తేయచ్చు" అని నైనిమా బసు అన్నారు.'ఇదంతా అమెరికాకు మింగుడుపడడం లేదు, రష్యా నుంచి చమురు కొంటున్నారంటూ సాకులు చెబుతోంది. ఒకవేళ రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపేస్తే భారత్‌పై అమెరికా సుంకాలు విధించదా?" అని ఆమె ప్రశ్నించారు.'ప్రధాని మోదీ అమెరికా వెళ్లిన సమయంలో, ట్రంప్ భారత్‌ను టారిఫ్ కింగ్ అని సంబోధించారు. అందువల్ల సుంకాలు విధింపును నిలువరించడం కష్టం. అయితే, దానిని కనీసం పరిమితుల్లోపు ఉంచొచ్చు" అని ఆమె అన్నారు.భారత్ విషయంలో ఈసారి ట్రంప్ కఠినంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. గత పదవీ కాలంలో కాస్త మృదువుగా వ్యవహరించినట్లు కనిపించారు.భారత్, పాక్ మధ్యన తన వల్లే కాల్పుల విరమణ జరిగినట్లు ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నారు, అయితే భారత్ మాత్రం కాల్పుల విరమణలో అమెరికా పాత్ర లేదని స్పష్టం చేసింది."ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని మోదీ తనకు కొంత క్రెడిట్ ఇవ్వాలని, లేదంటే కనీసం ఒక ఫోన్ కాల్ అయినా చేయాలని ట్రంప్ కోరుకున్నారు. కానీ, అది జరగలేదు. ఇది ట్రంప్ ఆగ్రహానికి కారణంగా తెలుస్తోంది" అని బసు అన్నారు.నాన్ టారిఫ్ నిబంధనలపై అమెరికా చాలా కాలంగా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. భారత్‌పై ట్రంప్ అసంతృప్తికి ఇదో పెద్దకారణం. ప్రతి దేశం నాన్ టారిఫులు విధిస్తున్నప్పటికీ , అమెరికా అందులోనూ మినహాయింపు కోరుకుంటోంది."""భారత్ అభివృద్ధి చెందుతున్న దేశం. అమెరికా అభివృద్ధి చెందిన దేశం. అందువల్ల రెండు దేశాలనూ ఒకేలా చూడలేం. దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహించడంపై భారత్ దృష్టి పెట్టింది" అని ఫైసల్ అహ్మద్ విశ్లేషించారు.

# అవే ఆరోపణలు... మారని రాహుల్ తీరు

న్యూఢిల్లీ, ఆగస్టు 8 చింత చచ్చినా పులుపు చావదంటే ఇదే రాహుల్ జీ. ఎన్నికల్లో దశాబ్దాల మీ పార్టీ కుంభకోణాలు చూసి.. విసిగి వేసారి జనాలు మోడీజీకి పట్టం కడితే ఆయన పాలనను మెచ్చి మూడు సార్లు గద్దెనెక్కిస్తే.. అమెరికా తొత్తుల మాయలోపడి.. ఫండింగ్ అనుసారం బీజేపీని ఎలా తొక్కేయాలో బాగానే ప్లాన్లు వేస్తున్నాడు మన ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. బీజేపీని ఎన్నికల్లో ఓడించే దమ్ము, ధైర్యం కాంగ్రెస్ కు ఎలాగూ లేదు. ప్రతిపక్ష పార్టీలకు వచ్చినన్నీ ఓట్లు, సీట్లు కూడా కాంగ్రెస్ కు రాలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోక ఇప్పుడు ఇక మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటే పాడిందే పాడరా పాసుపండ్ల దాస అన్నట్టుగా వల్లెవేశారు. దానికి సరైన ఆధారాలు చూపించడం లేదని బీజేపీ వాదులు మండిపడుతున్నారు. కొన్ని ఓట్లు చూపిస్తే గోల్ మాల్ అవుతుందా? ఇంత పెద్ద దేశంలో కొన్ని ఓట్లను ఎలా ప్రమాణికంగా తీసుకుంటారని బీజేపీ వాదులు ఎదురు ప్రశ్నిస్తున్నారు.ఢిల్లీ ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు వింటుంటే కామెడీ బాగా చేశారనిపిస్తోంది.. ఎన్నికల అనంతరం ఓట్ల చోరీ, నకిలీ ఓటర్లు, దళారీ వ్యవస్థలు అంటూ ప్రతిసారి ఓటమిని ధ్వంసపరిచేందుకు ఆయన చేసే ప్రయత్నం కొత్తేమీ కాదు. కానీ ప్రజలు మాత్రం ఇదే కథకు ఏడాదికేడాది విసుగుతో కూడిన వ్యతిరేకతను వ్యక్తపరిచారు. రాహుల్ చెప్పింది నిజంగా నిజం అయితే.. తెలంగాణలో , కర్ణాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. ఇక్కడ కూడా బీజేపీ ఓట్ల గోల్ మాల్ చేసి గెలవొచ్చు కదా.. ఈ పాయింట్ ను రాహుల్ ఎందుకు ప్రస్తావించడం లేదన్నది బీజేపీ వాదుల ప్రశ్న.ఓటమికి అసలు కారణం తమ పక్షంలో లేదని రుజువు చేయాలనేలా రాహుల్ ఆరోపణలు చేస్తూ మళ్లీ బీజేపీపై తప్పుడు విమర్శలు గుప్పిస్తున్నారు. "ఆటంబాంబు లాంటి ఆధారాలు" తమ వద్ద ఉన్నాయట! ఆ బాంబ్ ఎప్పుడు పేలుతుందో తెలీదు కానీ, కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా రోజుకో మాయబాంబ్ పేలుస్తూ ప్రజల మనస్సుల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తుంది. అయితే ఇప్పటి ప్రజలు మాత్రం అవే పాత స్టోరీలు వినేంత అమాయకులు కాకపోవడం గమనార్హం.మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించినా తన వద్ద ఉన్నటువంటి ఆధారాలను ఎప్పటికీ ప్రజల ముందు ఉంచలేరు. ఎన్నికల సంఘాన్ని హెచ్చరించడమో, అధికారులను బెదిరించడమో కాంగ్రెస్‌కు పరిష్కార మార్గంగా మారిపోయింది. కానీ ప్రజలు మాత్రం ఈ ఆరోపణలపై ఏ మాత్రం విశ్వాసం పెట్టడంలేదు.ఇదే మోడీజీని మూడుసార్లు ప్రధానిగా గద్దెనెక్కించిన దేశ ప్రజల తీర్పు. కాంగ్రెస్, రాహుల్ గాంధీకి ఓట్లు వేయకుండా మోడీ పాలనపై ప్రజల విశ్వాసాన్ని మరోసారి ధృవీకరించారు. నిజాయితీ, దేశభక్తి, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతున్న నాయకుడు నరేంద్ర మోడీకి తిరుగులేదని సమీక్షలో స్పష్టమైంది.ఓటమి వచ్చినప్పుడల్లా ఎన్నికల వ్యవస్థను నిందించడం, ఈసీపై శంకలు వేయడం ఒక రాజకీయ పాత అలవాటు అయ్యిందని ప్రజలు గుర్తించారు. ఇది నాయకత్వ లోపాన్ని దాచేందుకు చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు.మొత్తంగా చెప్పాలంటే ప్రజలు ఇప్పుడు ఓటు వేస్తున్నారు వ్యక్తిత్వానికి, నేతల మౌలిక విలువలకు. దానికి వ్యతిరేకంగా కేవలం ఆరోపణలతో రాజకీయం చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మేలు జరగదు.పరిణతి, ప్రత్యామ్నాయ ఆలోచనలతో ప్రజల మధ్యకు వచ్చి విశ్వాసాన్ని గెలుచుకోలేకపోతే.. ఓటమి తర్వాత బీజేపీపై, ఎన్నికల సంఘంపైనే తప్పుడు విమర్శలు చేయడం రాహుల్ గాంధీకి శాశ్వతంగా అంటుకున్న అలవాటుగా మారిపోయింది.ఈ కాకమ్మ కథలు ఎన్నిరోజులైనా ప్రజలు ఇక నమ్మే రోజులు పోయాయి రాహుల్ గాంధీ గారు.. ఎందుకంటే వారు ఓట్లు వేసి నమ్మింది మోడీని.. ఆయన్ను ఓడించే దమ్ములేని రాహుల్ ఇలా ఓట్ల గోల్ మాల్ అంటూ ఎంత రచ్చ చేసినా బీజేపీపై, మోడీపై దేశ ప్రజల విశ్వాసం అస్సలు చెక్కు చెదరదు.ఖ

# డ్రగ్స్ కు ఎడిక్ట్ అవుతున్న డాక్టర్లు
# ఒకే కాలేజీలో 32 మంది

హైదరాబాద్, ఆగస్టు 8 వైద్యో నారాయణో హరిఅన్నారు..! అంటే వైద్యుడు దేవుడితో సమానం. సమాజంలో డాక్టర్‌కు అంతటి హోదానిచ్చాం మనం. కానీ వరుస ఘటనలు వైద్య వృత్తికే మచ్చ తెచ్చేలా ఉన్నాయి. గతకొన్ని రోజులుగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతూ వందలాది మందిని అరెస్ట్ చేసిన ఈగల్ టీమ్.. పక్కా సమాచారంతో మెడిసిటీ మెడికల్ కాలేజీపై ఫోకస్ పెట్టింది. ఆ కాలేజీకి డ్రగ్స్ ఎలా వెళ్తున్నాయి..? ఎవరు తీసుకెళ్తున్నారు..? అంటూ నిఘా పెట్టి పలువురిని అరెస్ట్ చేయడంతో పాటు షాకింగ్ విషయాలు వెల్లడించారు అధికారులు. లేటెస్ట్‌గా ఈగల్ టీమ్‌కి దొరికిన డాక్టర్స్ డ్రగ్స్ డైరీ షాక్‌కి గురిచేస్తోంది. అటు పెడ్లర్ల లావాదేవీలు చూసి అధికారులే అవాక్కయ్యారు.జరీనాభాను, అర్ఫాత్ ఖాన్.. ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను పట్టుకున్నారు ఈగల్ టీమ్ అధికారులు. ఆ ఇద్దరి ఫోన్ కాల్స్, యూపీఐ ట్రాన్సాక్షన్‌ను ట్రాక్ చేసి 100 మంది డ్రగ్స్ కన్జ్యూమర్స్‌ను పట్టుకున్నారు. ఆ వందమందిలో 32మంది మెడిసిటీ కాలేజీకి చెందిన మెడికోలు ఉండటం షాక్‌కు గురిచేస్తోంది. ఆ ముప్పై రెండు మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. తొమ్మిది మందికి పాజిటివ్ వచ్చింది. పాజిటివ్ వచ్చినవారిలో ఇద్దరు మహిళా డాక్టర్లు ఉన్నట్లు తేల్చారు.ఈగల్ టీమ్‌కి దొరికిన ఇద్దరు పెడ్లర్లు మామూలోళ్లు కాదు..! అర్ఫాత్‌ఖాన్, జరీనాభానును అరెస్ట్ చేసిన అధికారులు విస్తుపోయే వాస్తవాలు వెల్లడించారు. అర్ఫాత్‌ఖాన్ దగ్గర నుంచి 6కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జరీనాభాను అకౌంట్ నుంచి జరిగిన ట్రాన్సాక్షన్స్ చూసి అధికారులే షాక్ అయ్యారు. కోటి యాభై లక్షల రూపాయల లావాదేవీలను గుర్తించారు. అందులో 26 లక్షల రూపాయలు హైదరాబాద్‌కు చెందిన డీలర్స్ నుంచి వచ్చినట్లు తెలిపారు.డ్రగ్స్ సరఫరా, ఆర్థిక లావాదేవీలు అటుంచితే? ముంబై, గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు అధికారులు. ఈ ఇద్దరికి సుమారు 100మంది డ్రగ్స్ డీలర్లతో లింకులున్నట్లు గుర్తించారు. అందులో 51మంది హైదరాబాద్‌లో ఉన్నట్లు తేల్చారు. వాళ్లను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదంటున్నారు.మొత్తంగా? మెడిసిన్ వెల్లాల్సిన మెడికల్ కాలేజీకి డ్రగ్స్ వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది..! ఒకే కాలేజీకి చెందిన 32 మంది మెడికోలు డ్రగ్స్‌కు బానిసవ్వడం షాక్‌కి గురిచేస్తోంది. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దొరికిన ఇద్దరు పెడ్లర్లతో లింక్స్ ఉన్న ఏ ఒక్కరినీ వదిలేదే లేదంటున్నారు.

# ఆ 20 మంది ఎవరు...

హైదరాబాద్ ఆగస్టు 8 తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ నేత, మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.రేవంత్ రెడ్డి వెనక 20 మంది ఆంధ్ర పెట్టుబడిదారులు ఉన్నారు. వారంతా తెలంగాణ సంపదను దోచుకుంటున్నారు. త్వరలోనే వారి బండారం బహిర్గతం చేస్తాను" అంటూ ఆయన సంచలనంగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్ వర్గాల్లో అంతర్గత కలహాలు మళ్ళీ ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ఉన్నా, తన మాటలు, వైఖరిని మార్చుకోవాలని సూచించారు. "తన భాష మార్చుకోవాలి.. హావభావాలు మార్చుకోవాలి. గంటల తరబడి మాట్లాడటం కాదు, ఆ శ్రద్ధను పరిపాలనపై చూపించాలి," అని ఆయన హితవు పలికారు.రాజగోపాల్ రెడ్డి, "ఇంకో మూడున్నరేళ్లు ఆయనే సీఎం. ఆ తర్వాత ఎవరు అవుతారు అనేది అధిష్ఠానం, ప్రజలు నిర్ణయిస్తారు," అని చెప్పారు. దీనితో కాంగ్రెస్ పార్టీ లోపలే లీడర్షిప్ పై ఒక స్థిరత్వం లేకపోవడం స్పష్టమవుతోంది.ఇటీవలే కాంగ్రెస్ విజయం సాధించినప్పటికీ, నేతల మధ్య విభేదాలు బయటపడటం పట్ల పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంపై పార్టీలోని సీనియర్ నేతల అసంతృప్తి ఇప్పటికీ కొనసాగుతుందనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.ఈ ఆరోపణలపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తారో, కాంగ్రెస్ అధిష్టానం ఏమేరకు మధ్యవర్తిత్వం చేస్తుందో చూడాల్సి ఉంది. రాజకీయంగా ఇది తెలంగాణలో కొత్త దిశగా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పత్రులను అందజేయండి
## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ ఆగష్టు 8 రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కలిశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రెండు విజ్ఞాపన పత్రాలను సీఎస్‌కు హరీశ్‌రావు అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పత్రులను అందజేయాలని సీఎస్‌ను హరీశ్‌రావు కోరారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి ఉన్నారు.ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. ప్రభుత్వానికి 665 పేజీల నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పూర్తిస్థాయి నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా.. కేవలం 60 పేజీలతో కూడిన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికపై పలు అనుమానాలు ఉన్నాయని, ఇది ఘోష్ రిపోర్టా.. కాంగ్రెస్ రిపోర్టా..? అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. 665 పేజీల నివేదికను విడుదల చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# సుంకాల సవాల్..
# ఇండియాకు ఇదో అవకాశం..

ముంబై ఆగస్టు 8 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఈ అదనపు 25% సుంకాలను విధించారు. ఈ సంక్షోభ సమయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఈ సవాలును అవకాశంగా మలచుకోవాలని సూచిస్తూ కీలక సంస్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 1991లో విదేశీ మారక నిల్వల సంక్షోభం భారత్‌ను ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించినట్లే, ఈ సుంకాల మథనం భారత్‌కు 'అమృతం' లభించే అవకాశాన్ని కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు, ఇప్పటికే ఉన్న 25% సుంకాలకు అదనంగా 25% 'పెనాల్టీ' సుంకంగా రష్యా నుంచి చమురు కొనుగోలు కారణంగా విధించబడ్డాయి.

ఈ సుంకాలు ఆగస్టు 27 నుంచి అమలులోకి రానున్నాయి, ఇవి భారత్ యొక్క 86 బిలియన్ డాలర్ల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. వస్త్రాలు, ఆక్వా ఉత్పత్తులు, తోలు, ఔషధాలు, ఆటోమొబైల్ రంగాలు వంటి కీలక రంగాలు వెంటనే నష్టపోయే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ఈ సుంకాలను 'అన్యాయం, అసమంజసం' అని విమర్శిస్తూ, దేశ ఆర్థిక భద్రత మరియు ఇంధన అవసరాల కోసం రష్యా నుంచి చమురు కొనుగోలు అవసరమని సమర్థించింది. అయినప్పటికీ, ఈ సుంకాలు భారత ఆర్థిక వృద్ధిని 0.2?0.3% వరకు తగ్గించవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.ఆనంద్ మహీంద్రా ఈ సుంకాల యుద్ధాన్ని 1991 విదేశీ మారక నిల్వల సంక్షోభంతో పోల్చారు, ఇది భారత్‌లో ఆర్థిక సంస్కరణలకు దారితీసింది. ఈ 'సుంకాల మథనం' నుంచి 'అమృతం' పొందేందుకు రెండు కీలక సూచనలను ఆయన ప్రతిపాదించారు. మొదటిది, వ్యాపార సౌలభ్యతను గణనీయంగా మెరుగుపరచడం. సమర్థవంతమైన సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను సృష్టించడం ద్వారా పెట్టుబడులకు భారత్‌ను ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చాలని సూచించారు. రాష్ట్రాలు, కేంద్రం సమన్వయంతో ఈ వ్యవస్థను అమలు చేయాలని, వేగం, సరళత, ఊహాజన్యతను నిర్ధారించాలని ఆయన నొక్కి చెప్పారు.

రెండోది, పర్యాటక రంగాన్ని విదేశీ మారక నిల్వలు, ఉపాధి సృష్టికి శక్తివంతమైన సాధనంగా మార్చడం. వీసా ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం, పర్యాటక కారిడార్‌లను అభివృద్ధి చేయడం, భద్రత, పరిశుభ్రత వంటి అంశాలను మెరుగుపరచడం ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేయాలని ఆయన సూచించారు.మహీంద్రా సూచనలు కేవలం ఈ రెండు అంశాలకే పరిమితం కాదు. ఆయన మరింత విస్తృతమైన సంస్కరణలను ప్రతిపాదించారు, వీటిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ద్రవ్య సహాయం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం, ఉత్పాదన?లింక్డ్ ఇన్సెంటివ్ పథకాల విస్తరణ, తయారీ రంగంలో దిగుమతి సుంకాలను క్రమబద్ధీకరించడం వంటివి ఉన్నాయి. ఈ చర్యలు భారత ఉత్పత్తుల యొక్క పోటీతత్వాన్ని పెంచడంలో సహాయపడతాయని, దీర్ఘకాలంలో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలు తమ జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతగా భావిస్తున్నట్లే, భారత్ కూడా స్వావలంబన, ఆర్థిక శక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యూరోపియన్ దేశాలైన ఫ్రాన్స్, జర్మనీ సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటూ, రక్షణ ఖర్చులను పెంచడం ద్వారా ఆర్థిక విధానాలను సవరించడం ద్వారా ఆర్థిక పునరుజ్జీవనానికి పునాది వేశాయి. అదేవిధంగా, కెనడా తన రాష్ట్రాల మధ్య ఉన్న వాణిజ్య అడ్డంకులను తొలగించడం ద్వారా ఆర్థిక సమైక్యతను సాధిస్తోంది. ఈ 'అనూహ్య పరిణామాలు' దీర్ఘకాలంలో ప్రపంచ ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని మహీంద్రా అభిప్రాయపడ్డారు.

భారత్ కూడా ఈ విధమైన వ్యూహాత్మక సంస్కరణల ద్వారా గ్లోబల్ ఆర్థిక వేదికపై తన స్థానాన్ని బలోపేతం చేసుకోవచ్చని ఆయన సూచించారు.డొనాల్డ్ ట్రంప్ విధించిన 50% సుంకాలు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపనున్నప్పటికీ, ఆనంద్ మహీంద్రా ఈ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకోవాలని సూచిస్తున్నారు. తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచే సంస్కరణల ద్వారా భారత్ తన ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసుకోవచ్చు. మహీంద్రా పిలుపు భారత్‌ను స్వావలంబన, గ్లోబల్ ఆర్థిక వేదికపై నమ్మకమైన శక్తిగా నిలబెట్టే దిశగా ఒక బలమైన మార్గనిర్దేశం.

## రాఖి ఒక పవిత్ర శక్తి

మానవుల సంఘ జీవితాన్ని సూక్ష్మ శరీరంలోని నీశుద్ధ చక్రం నిర్దేశిస్తుంది. పవిత్రమైన బాంధవ్యాలను వాటిని ఆనందించే వారిలో ఆరోగ్యంగా ఉంటుంది.దీనివల్ల తన జీవితంలో ఎదురయ్యే రకరకాల ఒడుదోడుకులను తట్టుకొని నిలిచే స్థిత ప్రజ్ఞత పొందుతాడు. ఈ స్థితికి చేరాలంటే స్త్రీ,పురుషులు జీవిత భాగస్వాములను తప్ప మిగిలిన వారి పట్ల సోదర సోదరీ భావం కలిగి ఉండాలి.అటువంటి పవిత్రమైన మానవ సంబంధాలు స్థిరపడినప్పుడే నేటి సమాజంలో మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థలోని విశుద్ధ చక్రంలో ఎడమ వైపున సోదరి తత్వానికి ప్రతీకగా శ్రీ విష్ణు మాయ నెలకొని ఉంటుంది.అందుకే సహజ యోగ లు,ధ్యాన సాధన,చేస్తున్నా ప్రతి ఒక్కరూ ఈ సోదర సోదరి బంధాన్ని పవిత్ర శక్తిగా భావిస్తారు తమ దైనందిన జీవితంలో దానికి అనుగుణంగా నడుచుకుంటారు. రాఖీ పండుగను ప్రపంచవ్యాప్తంగా సామూహికంగా జరుపుకుంటారు.

# ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్

**రాష్ట్ర ప్రాణుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకం**
**నిపుణుల కమిటీ సూచనల మేరకు పనులు ప్రారంభం**
**ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో ఎలక్ట్రోమెగ్నటిక్ సర్వే**
**జియాలోజికల్ సర్వే ఇండియా భాగస్వామ్యంతో**
**ఏరియల్ లీడార్ సర్వే నిర్వహిస్తాం**
**మూడు దశాబ్దాల అనంతరం నీటిపారుదల శాఖలో పదోన్నతులు**
**సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు**
**రంగంలోకి దిగిన నిపుణుల బృందాలు**
**సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పై ఐ ఐ టి ఖరగ్ పూర్ అధ్యయన నివేదిక**
**సమగ్ర పరిశీలన**
**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

అర్ధాంతరంగా నిలిచి పోయిన ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ పనుల పునరుద్ధరణకు ప్రణాళికా బద్దంగా కార్యాచరణకు పూనుకున్నామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన వెల్లడించారు

ఈ విషయమై

శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

నీటిపారుదల రాష్ట్ర సలహాదారుడు ఆదిత్యాదాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్, రమేష్ బాబు,ఆర్%ఉ%ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,సి.ఇ అజయ్ కుమార్ తదితరులు ఈ సమీక్ష లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఎల్.బి.సి పనులను పునఃప్రారంభించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన తెలిపారు.

అందుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడంతో పాటు పాలనా పరమైన అనుమతులు పొందేందుకు గాను త్వరలోనే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు.

దురదృష్టవశాత్తు జరిగిన ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదం అనంతరం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నివేదికను,సూచనలను అనుసరించి పునరుద్ధరణ ప్రక్రియ మొదలు పెట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీశైలం దిగువ బాగాం నుంచి వచ్చే వరద కాలువ మిగిలిన 9 కిలోమీటర్ల టన్నెల్ తవ్వకానికి ఆటంకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఫలితంగా ప్రతి సంవత్సరం ఆ నీటిని ఎత్తిపోసేందుకే ప్రతీ సంవత్సరం 750 కోట్లు కేవలము విద్యుత్ చార్జీలను చెల్లించాల్సి వస్తుందన్నారు.

అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు సాగు నీరు,ఫ్లోరోసిస్ రహిత సాగు నీటిని అందించేందుకుద్దేశించ బడిన ఈ ప్రాజెక్ట్ మరో తొమ్మిది కిలోమీటర్లు సొరంగ మార్గం పూర్తి అయ్యే సమయంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమన్నారు.

వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఆధునిక పరిజ్ఞానంతో ప్రాజెక్టు పనులను పునరుద్ధరించి పూర్తి చేయాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు.

అందులో భాగంగా నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(%చీ+=×%) ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రోమెఘ్నటిక్ సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

పర్వత భూభాగంలో ఉన్నందున హెలికాప్టర్ సర్వే తప్పని సరైందన్నారు.ప్రాజెక్టు పునరుద్ధరణ పనుల ప్రారంభానికి ఈ సర్వే దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అంతే గాకుండా జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(%+. ా. ×%)ని కుడా ఈ పనుల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు.పునరుద్ధరణ పనులు ప్రణాళికా బద్దంగా నిర్వహించేందుకు గాను లిడార్ సర్వే ను కుడా నిర్వహించ బోతునట్లు ఆయన ప్రకటించారు. అదే సమయంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిన అంచనా వ్యయాన్ని మించనీయకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

మూడు దశాబ్దాల తరువాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు

మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం అనంతరం నీటిపారుదల శాఖలో పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేశామన్నారు.అదీ కుడా పారదర్శకంగా నిర్వహించామని,ఏ.ఇ.ఇ ల నుండి సి.ఇ ల వరకు 47 మంది అసిస్టెంట్ ఇంజినీర్ల నుండి డిప్యూటీ ఇంజినీర్ల వరకు 127 మంది,ఎస్.ఇ ల నుండి సి.ఇ ల వరకు 13 మంది ఉన్నారన్నారు. అన్నీ విభాగాల సిబ్బందికి 33 సంవత్సరాల తరువాత స్కెల్ తో పాటు పదోన్నతులను క్రమబద్దీ కరించామన్నారు. ఇందుకు ప్రతిభ,సీనియారిటీ లను ప్రాతిపదికను తీసుకున్నామన్నారు.ఇక నుండి నీటిపారుదల శాఖా సిబ్బంది తమ తమ బాధ్యతలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆయన ఉద్భోధించారు.పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసే పనులలో నిమగ్నం కావాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు.

సింగూర్ డ్యామ్ కు కట్టుదిట్టమైన చర్యలు

సింగూర్ డ్యామ్ ను పరిశీలించి అత్యవసర భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంలో ఉపేక్షిస్తే సహించేది లేదన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్యామ్ లు,రిజర్వాయర్ లతో పాటు ఇతర జలాశయాలను నిత్యం పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ప్రమాదం అని భావించి ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సమ్మక్క సారక్క బ్యారేజ్ పై ఐ ఐ టి ఖరగ్ పూర్ నివేదిక

తెలంగాణ రాష్ట్రంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్ తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుల బ్యాక్ వాటర్ తో ఛత్తీస్ ఘడ్ పై చూపే ప్రభావాల పై ఐ ఐ టి ఖరగ్ పూర్ జరిపిన అధ్యయనం నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చేరింది.




ములుగు జిల్లా ఏటూరునాగరం మండలంలోని తుపాకులగూడెం గ్రామ సమీపంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్ నిర్మాణం తెలంగాణా ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి బ్యారేజ్ నిర్మాణంతో ఛత్తీస్ ఘడ్ లో సుమారు 40 హెక్టార్లు ముంపు కు గురవుతుందని ఐ ఐ టి ఖరగ్ పూర్ ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దీని ప్రభావం ఛత్తీస్ ఘడ్ లోని కోటూర్,తార్లగూడ,గంగారాం,కంబల్పేట లతో 10.9 చ.కి.మీ భూబాగం ముంపుకు గురౌతుందని అధ్యయనంలో తేలిందన్నారు.

అయితే అదే సమయంలో ఈ బ్యారేజ్ ని పూర్తి చేసేందుకు గాను ఛత్తీస్ ఘడ్ తో సంప్రదించి అవసరమైన అనుమతులు తీసుకుంటామన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6.94 టి.యం.సి ల నీటితో 16.40 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు.2017 లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ నిర్మాణం 2022 లో పూర్తి కావల్సి ఉండగా వివిధ కారణాలతో పనులలో జాప్యం జరిగిందన్నారు.ఛత్తీస్ ఘడ్ తో సంప్రదింపులు జరిపి త్వరితగతిన పూర్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు

## దొంగ ఓట్ల చోరీనీ అరికట్టాలి ఎంపీ మల్లు రవి .




డు న్యూ ఢిల్లీ పార్లమెంట్ హౌస్ ముందు బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కొని చేస్తుందని దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ దారిలో అధికారంలోకి వస్తుందని ఫ్లాకార్డు పట్టుకొని ఇండియా అలయన్స్ ఎంపీల తో కలిసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి నిరసన తెలిపారు. .ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఎన్నికల సంఘం, బీజేపీ కుమ్మక్కై భారీగా అక్రమాలకు పాల్పడ్డాయి.బిఐదు రకాల అవకతవకలతో మోసంఒక్క సెగ్మెంట్ను పరిశీలిస్తేనే,1,00,250 తప్పుడు ఓట్లు తేలాయి. ప్రజాస్వామ్యంపై ఇదో అణు బాంబు,డిజిటల్ ఓటర్ల జాబితాలు ఇస్తే,దేశవ్యాప్త అక్రమాలు బయటికొస్తాయ్‌న్యాయవ్యవస్థ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ లోక్ సభ నాయకులు రాహుల్ గాంధీ తెలియజేశారని ఎంపీ మల్ల రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఇండియా అలయన్స్ ఎంపీలు పాల్గొన్నారు.




## ఉంటే ఆధారాలివ్వు.. లేదంటే దేశానికి క్షమాపణ చెప్పు'..
## రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఈసీ కౌంటర్

న్యూ డిల్లీ ఆగష్టు 8 ఓటర్ల జాబితా లో అక్రమాలు జరుగుతున్నాయని, అధికార బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీ కి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. రాహుల్ వ్యాఖ్యలను అర్థం పర్థం లేనివిగా అభివర్ణించింది.రాహుల్‌గాంధీ తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే తన సంతకంతో ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని ఎన్నికల సంఘం కౌంటర్ ఇచ్చింది. గురువారం సాయంత్రం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు.ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఇతర రాష్ట్రాల ఓటర్ల జాబితాలోనూ అదే వ్యక్తి పేరు ఉండటం, ఉనికిలో లేని చిరునామాలలో ఓటర్లు ఉండటం, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం-6 దుర్వినియోగం లాంటి అనేక అవకతవకలను తాము తమ సర్వేలో గుర్తించామని తన ప్రజెంటేషన్‌లో రాహుల్‌గాంధీ వివరించారు.అదేవిధంగా అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను రూపొందించిందని, డిజిటల్ ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. 'రాహుల్ గాంధీ తన విశ్లేషణకు, ఈసీపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ సంతకం చేయకపోతే ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదన్నట్టు. అప్పుడు ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి' అని ఈసీ వర్గాలు స్పష్టం వ్యాఖ్యానించాయి.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం

బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉప కమిషనర్,ఈవో రామాంజనేయులు,వేద పండితులు జ్వాలా చక్రవర్తి,కళ్యాణ్ చక్రవర్తి,ల ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవమూర్తిని కొలువుంచి మహిళలు సామూహికంగా వ్రతం ఆచరించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.అలాగే బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నంత పాఠశాలలో సామూహికంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. సౌభాగ్యం,ఆరోగ్యం,సంపద కలిగించే వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వ్రతం మహత్యాన్ని అర్చకుడు శ్రీకాంత్,వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలోమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానానికి స్వస్తి
## తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కీలక నిర్ణయం..

చెన్నై ఆగష్టు 8 తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య హిందీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో స్టాలిన్ జాతీయ విద్యా విధానానికి స్వస్తి పలికారు. తమిళనాడు రాష్ట్ర ప్రజల కోసం సొంతంగా స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి కౌంటర్‌గా స్టాలిన్ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ప్రవేశపెట్టబోతున్నారు. అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో నూతన స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని స్టాలిన్ శుక్రవారం ఆవిష్కరించారు. కేంద్రం చెబుతున్న త్రిభాషా సూత్రాన్ని తోసిపుచ్చుతూ ద్విభాషా అజెండాతో ఈ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. 2022లో రిటైర్డ్ జడ్జి జస్టిస్ మురుగేశణ్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి, నూతన విద్యావిధానాన్ని రూపొందించాలని ఆదేశించగా, ఈ కమిటీ గతేడాది తమ ప్రతిపాదనలను సీఎం స్టాలిన్‌కు అందజేసింది. మురుగేశణ్ కమిటీ అందించిన రిపోర్టును క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం తాజాగా ఇవాళ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని ఆవిష్కరించారు స్టాలిన్.

స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీలోని ముఖ్యాంశాలు..

మాతృ భాషతో పాటు ఇంగ్లీష్, ఏఐ, సైన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వం.. కొత్త విద్యావిధానంలో ప్రవేశ పరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. 11, 12వ తరగతుల మార్కుల ఆధారంగా యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. 3, 5, 8 తరగతులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కమిటీ తోసిపుచ్చింది. దీని కారణంగా అధిక డ్రాపౌట్ రేటు పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడింది.

## పారిశుధ్య కార్మికులకు ఉచితంగా చీరలు,
## యూనిఫామ్ పంపిణీ

మద్దికేర మండల కేంద్రంలోని హరిజన కాలనీ నందు గద్దల రాజకుమార్ తల్లి కీర్తిశేషులు గద్దల శాంతమ్మ 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు పారిశుద్ధ్య కార్మికులకు బండారు సర్పంచ్ బండారు సుహాసిని, మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా ఎస్సీ అధ్యక్షులు ఆర్ . వెంకటేశ్వర్లు, పాస్టర్ చెరువు ఆనంద్ చేతుల మీదుగా పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి చీరలు పురుషులకు యూనిఫామ్ వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు భాస్కర్, ఎడవల్లి అంజి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మి వ్రతం
## - విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మి మండపం

తిరుపతి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

తిరుపతి కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామి, అమ్మవార్లను మేల్కొల్పి మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ ఊంజల మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. అనంతరం శ్రీ వరలక్ష్మీ వ్రతం మహత్యాన్ని ఆలయ అర్చకులు తెలియజేశారు.

# ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### లాభసాటి ఆయిల్ పామ్ పంట పై రైతులకు అవగాహన కల్పించాలి
### సాగు ఆసక్తి చూపిన రైతుల ప్లాంటేషన్ పూర్తి చేసుకునేలా ఫాలో అప్
### ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9398684240 ఏర్పాటు
### ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్





**రాజన్న సిరిసిల్లజిల్లా, ఆగస్టు 08:(ప్రజాబలం ప్రతినిధి)**ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, మన దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.

ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, మొక్కలు డ్రిప్ అంతర్ పంటల పై 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దాదాపు ఎకరానికి 52,000 వరకు సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1135 ఎకరాల గల 322 రైతులు ఆయిల్ పంప్ అంట సాగుకు ఆసక్తి చూపించారని, 99 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంటా, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్ల పల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నులు లు వరకు రావచ్చని, ఇప్పటి వరకు 14 టన్నులు హార్వెస్టింగ్ చేశారని, టన్ను 18 వేల రూపాయల ధర లభించిందని, పంట దిగుబడి వస్తున్న రైతుల అనుభవాలను కొత్త రైతులకు తెలియజేయాలని

. లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9398684240 కు తెలియజేయాలని అన్నారు. పంట లాభం పై అధిక ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎం ఆర్ ఎస్ విద్యార్థులకు వైద్య పరీక్షలు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహణ.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో పీహెచ్ సీ డాక్టర్. సారియా అంజుమ్, ఆర్ బి ఎస్ కే వైద్య సిబ్బంది ఎల్లారెడ్డిపేట మండలంలోని ధూమాలలోని ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్షియల్ ( ఈఎంఆర్ఎస్ ) లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనుమానితులకు రక్త పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థులకు జలుబు, దగ్గు సమస్యలు ఉన్నాయని పి హెచ్ సి డాక్టర్. సారియా అంజుమ్ నిర్ధారించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కొని వేడి వేడి ఆహారాన్ని తినాలని సూచించారు. విద్యాలయం ఆవరణలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సిబ్బందికి సూచించారు. ఏకలవ్య గురుకుల పాఠశాలలో కలుషిత హారం తో కూడిన జ్వరాలు లేవని, డాక్టర్ స్పష్టం చేశారు.



ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# క్రీడా పాఠశాలలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలి

### విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ - ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థి ఫలితాలపై సమీక్ష
### స్పోర్ట్స్ స్కూళ్ళు, అకాడమీ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
### క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ ఆగస్టు 8 తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఈరోజు ఎల్బీ స్టేడియంలో చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఆయనరాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల పనితీరు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ,2025?26 విద్యా సంవత్సరానికి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరగాలనిహకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌తో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ స్కూళ్లలో ఆధునిక క్రీడా శిక్షణ, విద్యలో మెరుగుదల సాధించాలని అధికారులకు సూచించారు.హకీంపేట్‌లో తక్షణ మరమ్మతులు, అన్ని స్కూళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ అకాడమీల పనితీరు మెరుగుపరిచి విద్యార్థి క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం నిర్వహించాలని కోరారు స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో త్రైమాసికంగా బ్యాటరీ టెస్టులు నిర్వహించి , కంప్యూటరైజ్డ్ రిపోర్టులు తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.ప్రతిభ ఆధారంగా విద్యార్థుల వర్గీకరణ (ం?ఈ) చేసి క్రీడా ప్రతిభ లేని వారిని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లకు బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్లో పనిచేసే అధికారులు సిబ్బంది కోర్సులు అందరూ విద్యార్థుల సంక్షేమం కోసం తమ పిల్లలుగా చూసుకోవాలని వారికి ఇబ్బందులు రాకుండా వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రేరణాత్మక తరగతులు, వ్యక్తిత్వ వికాస అంశాల్లో శిక్షణ యోగ శిక్షణ తప్పనిసరి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణ విద్యార్థిని విద్యార్థులు సాధించిన విజయాలను ప్రదర్శించేందుకు ప్రతి స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కొరకు విజిటర్స్ హాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.ఎల్.బి. స్టేడియంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం చేసి అన్ని అకాడమీలను స్పోర్ట్స్ స్కూల్ లలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఈ కాన్ఫరెన్స్ వాళ్లకు అనుసంధించాలని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడా శాఖలోని అన్ని విభాగాలపై నిరంతరం సమీక్షలు చేస్తామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీల పనితీరు మెరుగుపరచడమే కాకుండా అన్ని అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకుంటూ సమగ్ర క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు.విధుల్లో అలసత్వం వహించే ఎవరిని కూడా ఉపేక్షించమని మంత్రి శ్రీహరి తెలిపారు

# శ్రీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలియజేసిన బీమగాని సౌజన్య గౌడ్

## ట్రైన్ లోనే రాఖీ సంబరాలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**రాహుల్ గాంధీ ఆదేశంతో సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తెలంగాణా రాష్ట్రంలో కులగణన సర్వే చేయించి దేశానికే తెలంగాణా ఆదర్శంగా నిలిచేలా అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేసి గవర్నర్ ఆమోదం కొరకు పంపడం జరిగినది. గవర్నర్ ఆ ప్రతిపాదనను కేంద్రానికి పంపించినారు. కేంద్రం కుంటీసాకులు చెబుతూ పార్లమెంట్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టకుండా కాలయాపణా చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఎఐసీసీ తెలంగాణా ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కూమార్‌గౌడ్ ఛలో ఢీల్లీ కార్యాక్రమానికి పిలుపునివ్వడంతో ఢీల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యాక్రమంలోపాల్గోని తిరుగు ప్రయాణంలో





పవిత్ర శ్రావణ శుక్రవారం జరుపుకునే శ్రీ వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ, ఖైరతాబాద్ జిల్లా అబ్జర్వర్ బీమగాని సౌజన్య గౌడ్ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ వరలక్ష్మి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు.





## మడిపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్

## సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు ఒక ట్రాక్టర్ సీజ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్ట్ 08**జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో హుజరాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి. వెంకటరమణ హాజరయ్యారు. గ్రామంలోని అన్ని వార్డులలో తిరుగుతూ అనుమానితులను, ఎలాంటి పత్రాలు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి డీసీపీ వెంకటరమణ గ్రామంలో ఎలాంటి అనుమానితులు మీ గ్రామంలో తిరుగుతున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వాలని అన్నారు. గ్రామాలను సైబర్ నేరగాళ్లు ఎక్కువగా టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని మీ యొక్క మొబైల్ ఫోన్ కు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని ఏదైనా అనుమానం కలిగితే, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, స్థానిక పోలీసులను సంప్రదించాలని ప్రజలకు తెలిపారు. గ్రామాల్లో యువత మాదక ద్రవ్యాల కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండాలని గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్, రూరల్, సిఐలు, రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, హుజరాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, నాలుగు మండలాల ఎస్ఐలు, హెడ్ కానిస్టేబులు. సిబ్బంది పాల్గొన్నారు




## మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగాలి

## బాలీవుడ్ నటి వామికా గబ్బి



మహిళ లు తమ లో ఆత్మ విశ్వాసం పెంచుకున్నపుడే తాము అనుకున్న లక్ష్యాలను సాధించగలరు అని బాలీవుడ్ తార వామికా గబ్బి అభిప్రాయ పడ్డారు, దక్షణ భారత దేశ సంస్కృతి, సంప్రదాయలను ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నాల్లో భాగంగా చేపట్టిన మిస్ ఇండియా యూ కే ప్రాజెక్టు ను నగరంలోని బంజారాహిల్స్ తాజ్ డెక్కన్ లో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తు మిస్ ఇండియా యు కే లాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు తమ లో నైపుణ్యం గూర్చి ప్రపంచానికి తెలియజేయ వచ్చు అన్నారు, ప్రాజెక్టు నిర్వాహకులు స్టార్ డస్ట్ పేజెంట్స్ ప్రతినిధులు సత్య, క్రాంతి, సాయి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని సాంస్కతిక వారసత్వాన్ని, ప్రతిభను, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు మిస్ ఇండియా యూకే ప్రాజెక్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏడాది పొడుగునా సాగుతుందని ఇందులో భాగంగా తొలుత మిస్ తెలుగు యూకే, మిస్ తమిళ యూకే, మిస్ కన్నడ యూకే, మిస్ మలయాళం యూకే పోటీలు నిర్వహించబడతాయి అని అన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు నగదు బహుమతులతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. త్వరలోనే ఈ మిస్ ఇండియా యూకే ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ తో పాటు ప్రమోషన్ వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పేజెంట్ లో అందాల పోటీలే కాకుండా దక్షిణ భారతీయుల సాంప్రదాయాలను ప్రపంచ వేదికకు పరిచయం చేసేందుకు ఈ సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు

## మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ

## మున్సిపల్ కమిషనర్ అయాజ్



**హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 8**జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ తల్లి కీర్తిశేషులు మదిరే రామమ్మ రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులకు చీరలు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సేవలు మరువలేని వని కార్మికుల వల్లే పట్టణం కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు బార్డర్లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం

## ఏర్పాటు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అపెరల్ పార్కులో అందుబాటులోకి.**

**జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు**

**ప్రారంభించిన కలెక్టర్, సిరిసిల్ల ఏ.ఎం.సీ చైర్ పర్సన్, డీఏఓ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు -08 (ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో అత్యవసర సమయంలో వినియోగించేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఎప్పుడైనా.. ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్ లో అందుబాటులో పెడతామని తెలిపారు.

అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం మాట్లాడారు.

జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సివస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు

## వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు ఘన సన్మానం.

## చేనేత కార్మికులను సత్కరించిన కుడికాల భాస్కర్, చిలుక మారి శ్రీనివాస్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు.08**హుజూరాబాద్ పట్టణంలోని రాంపూర్ గ్రామంలోగల బాపుజీ చేనేత సంఘంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారాహి ఫౌండేషన్ చైర్మన్ కుడికాల భాస్కర్ హాజరై బాపుజీ సంఘంలో పనిచేస్తున్నటువంటి నేత కార్మికులకు టిఫిన్ బాక్స్ లతోపాటు, చేనేత కండువాలు బహుకరించి వారిని సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూబిచేనేత దినోత్సవం సందర్భంగా నేత కార్మికులకు సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని పద్మశాలి కార్మికుల శ్రేయస్సు కొరకు నావంతు సహాయక సాకారం అందిస్తున్నాననితెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతానని హామీ ఇచ్చిన కుడికాల భాస్కర్ ని చేనేత కార్మికుల నాయకులు రాజమౌళి తోపాటు మిగతా నేత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారాహి సంస్థ డైరెక్టర్లు చిలుకమారి శ్రీనివాస్, గాజవెల్లి మనోహర్, జినుకల్ల లక్ష్మణ్ రావు, రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ, మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, గాజంగి అఖిల్, చెల్పూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అడెపు సమ్మయ్య, శాలపల్లి పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు అడెపు పోచమల్లు, స్థానిక పద్మశాలి నాయకులు కురపాటి రామచంద్రం, చంద్రమౌళి, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్ తో యువరైతు మృతి



వికారాబాద్ కరెంట్ షాక్ తో యువరైతు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలం ముద్దాయి పేట గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన పాలేపల్లి రమేష్ (38) తన పది గుంటల వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో శు క్రవారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టాల్సిన ఉద్దేశంతో పొలానికి వెళ్లి సర్వీస్ వైరు కింద పడి ఉండడం గమనించి దానిని సరిచేసే క్రమంలో కరెంట్ షాక్ గురై మరణించాడు. యువ రైతులు ముద్దాయి పేట గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. రమేష్ మృతితో అతడి భార్య గౌరమ్మ,, కొడుకు ప్రదీప్, కుమార్తె శ్రీజ అనాథలయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

## 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ.

## .కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

అమరావతి ఆగష్టు 8 కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.

### నిండిన జంట జలాశయాలు

హైదరాబాద్ గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు జంట జలాశయాలు నిండుకుండలా మారాయి. హిమాయత్ సాగర్ ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద మీరు హిమాయత్ సాగర్ కు పోటెత్తుతుంది. రిజర్వాయర్ పూర్తిస్థాయికి చేరిన నీటి మట్టం1764 చేరింది. నాలుగు గేట్లు ఎత్తి 1,400 క్యూసెక్కుల నీటిని అధికారులు మూసిలోకి వదులుతున్నారు. గురువారం రాత్రి ఒక గేట్ ఎత్తారు. హిమాయత్ సాగర్ కి మరింత వరద నీళ్లు పెరగడంతో శుక్రవారం ఉదయం మరో మూడు గేట్లు ఎత్తివేసారు. హిమాయత్ సాగర్ ఎఫ్టీఎల్ 1764 ఫీట్లు కాగా ప్రస్తుతం 1763.10 ఫీట్లు మెయింటెన్ చేస్తున్నారు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీ పరివాహక ప్రాంతాలకు అలెర్ట్ జారీ చేసారు.

# దండేపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

## బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం,భరోసా కల్పించాలి

## మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 08 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.,జోన్ పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్,ప్రజలతో,ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,లా అండ్ ఆర్డర్ ఇష్యూస్,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్సై ని అడిగి తెలుసుకున్నారు.డీసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు, పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు,పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని,గంజాయి,మత్తు పదార్థాల,పిడియస్ రైస్,గుడుంబా సరఫరా,విక్రయం,అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని,చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ ఉన్నారు.

# రోడ్ సేఫ్టీపై డ్రైవర్లకు అవగాహన

## ఏసీపీ ఏసీపీ ప్రకాష్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 08 :** లక్షెట్టిపేట పట్టణంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాలులో రోడ్డు సేఫ్టీపై ఆటో, టాటా ఏసీ,స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ హాజరయ్యి డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, అతివేగం ప్రమాదకరం,వాహనాల పత్రాలు అనగా ఆర్సీ, ఇన్సూరెన్స్,ఫిట్నెస్,పొల్యూషన్ అన్ని వాహనాల వెంట ఉంచుకోవాలి.ముఖ్యంగా స్కూల్ బస్ డ్రైవర్స్ జాగ్రఅత్తగా అంకిత భావంతో వృత్తి చేపట్టాలి.మిమ్మల్ని నమ్మే పిల్లలను వాళ్ళ తల్లితండ్రులు మీతో స్కూల్స్ కి పంపడం జరుగుతుంది.వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకండి.ప్రతి బస్సుకు డ్రైవర్ మరియు క్లినర్ తప్పకుండా ఉండాలి.వాళ్ళ వివరాలు బస్సులో అంటించుకోవాలి.వివిధ ప్రాంతాల్లో పిల్లలను బస్ దింపిన తర్వాత క్లినర్ వాళ్ళను దగ్గరుండి రోడ్డు దాటించాలి.వాళ్ళు వెళ్తారులే అని ఎట్టి పరిస్థితుల్లో అనుకోకూడదు,ఇప్పటి నుండి అన్ని వాహనాలు ఆకస్మిక తనికీలు చేయడం జరుగుతుంది. ఇట్టి విషయం గమనించండి,ఈ ఆవగాహన కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి,లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2 రామయ్య,దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.ఈ వగాహన కార్యక్రమంలో స్లక్షెట్టిపేట పట్టణం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి బియ్యం నగదు అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 8** మందమర్రి పట్టణంలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న దేవేందర్ తల్లి ఇటీవల మరణించగా ఆటో యూనియన్ నాయకులు శుక్రవారం ఆటో డ్రైవర్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఆటో డ్రైవర్ సంఘం గౌరవ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో దేవేందర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం రెండువేల రూపాయల నగదును ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కొంతమంది కావాలని పని కట్టుకొని ఆటో యూనియన్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మానుకోవాలని సూచించారు. ఆటో యూనియన్ కార్మికుల పట్ల ఎప్పుడు నిబద్ధతతో పని చేస్తుందని సూచించారు అందరం ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# రాజన్న ఆలయంలో డాగ్ స్కాడు, బాంబ్ స్కాడ్ తనిఖీలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రోజున పోలీసుల ఆధ్వర్యంలో డాగ్ స్కాడు, బాంబ్ స్కాడ్ బృందాలు అణువణువు తనిఖీలు నిర్వహించారు. వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా నెలకొంది. రాజన్న ఆలయంలోని క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లు, కళ్యాణకట్ట తదితర ప్రదేశాలలో తనిఖీలను క్షుణ్ణంగా నిర్వహించారు. రాజన్న భక్తుల భద్రత పట్ల శ్రద్ధ వహిస్తూ పలు సందర్భాలలో డాగ్ స్కాడు, బాంబ్ స్కాడ్ తనిఖీలు నిర్వహించడం సాధారణ విషయమని అధికారులు తెలిపారు

# నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 8:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆదివాసులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్ తెలిపారు. శుక్రవారం ఊరు మందమర్రిలో గల మద్ది రాంచందర్ విగ్రహం దగ్గర ఆదివాసీ దినోత్సవ వేడుకల గోడ పత్రాలను విడుదల చేసారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు గంట సత్యం, బైరినేని లక్ష్మణ్, లౌడం రాజుకుమార్, మెషినేని అరుణకుమార్, పాలమాకుల భీంసేన్, పల్లె పృథ్వీరాజ్, పూజారి అరుణ్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీల పోస్టర్ల ఆవిష్కరణ

## విడుదల చేసిన జి. ఎం గాజర్ల దేవేందర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 8** మందమరి పట్టణంలోని కమ్యూనిటీ హాల్లో ఈ నెల 31న నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల పోస్టర్లను ఆవిష్కరించారు. శుక్రవారం మందమర్రి జిఎం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల పోస్టర్లను జిఎం గాజర్ల దేవేందర్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆత్మ రక్షణ ఎంతో ముఖ్యమని విద్యార్థులందరూ కూడా ఈ మార్షల్ ఆర్ట్స్ ను నేర్చుకోవాలని దానికి తగ్గట్టుగా తల్లిదండ్రులను కూడా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి మిట్ట సూర్యనారాయణ, మంచిర్యాల జిల్లా కుంగ్ ఫూ అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ కార్యదర్శి రవి రామ్మోహన్, ఆల్ స్టేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు సరేష్, వైస్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి లు పాల్గొన్నారు

# కామాఖ్య దేవి ఆలయంలో వరలక్ష్మి వ్రత పూజలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 8** మంచిర్యాల జిల్లా మందమర్రి బురద గూడెంలోని త్రిశక్తి అష్టలక్ష్మి మరియు కామాఖ్య దేవి ఆలయంలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం కుంకుమ అర్చన సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు కుంకుమార్చన సౌభాగ్య వృద్ధికై ఆయువు ఆరోగ్యాలు అందరికీ బాగుండాలని ఈ వరలక్ష్మి వ్రతాన్ని జరిపించడం జరిగిందన్నారు. అలాగే పూజ చేయడం వలన సకల అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగి ఉంటారని అన్నారు. వరలక్ష్మి వ్రత మహోత్సవంలో సుమారు వెయ్యి మంది మహిళలు పాల్గొన్నారని ఆయన తెలిపారు

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన రాజన్న ఆలయ ఈవో.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి రాధాబాయి సందర్శించారు.

ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రాకపోకలను సమీక్షించి, ఏర్పాట్లను పరిశీలించారు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకు గూడెపు వెంకట ప్రసాద్, ఆలయ ఇన్స్పెక్టర్ మరిపెల్లి లక్ష్మీనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జగ్గారావు పల్లి శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలంలోని జగ్గారావు పల్లి గ్రామ శివారులోని వరద కాలువ ప్రక్కన పేకాట ఆడుతున్న వారిపై బోయినపల్లి పోలీసులు మెరుపు దాడి చేశారు.

బోయినపల్లి ఎస్సై రాజ్ కుమార్ కు అందిన విశ్వాసనీయ సమాచారం ఆధారంగా పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి జరిపారు.

ఈ దాడిలో గంగాధర మండలానికి చెందిన ఐదుగురు ని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 7,200/- నగదు రూపాయలను, నాలుగు సెల్ ఫోన్ లను, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు పేకాట రాయుళ్లు పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసే దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాజకుమార్ వెల్లడించారు

# ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్ 2025 - సెలబ్రేటింగ్ ఎక్సలెన్స్ ఇన్ తెలంగాణ.




హైదరాబాద్, 8 ఆగస్టు 2025: రౌండ్ టేబుల్ ఇండియా తెలంగాణలోని వివిధ రంగాలలో విశేషంగా రాణించిన అచీవర్స్ మరియు ఎమర్జింగ్ వ్యక్తులను సన్మానించేందుకు "ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్" యొక్క 6వ ఎడిషన్ను గర్వంగా ప్రకటిస్తోంది. ఈ అవార్డులు మన సమాజ అభివృద్ధికి గణనీయంగా దోహదపడిన వ్యక్తులను మరియు సంస్థలను గౌరవిస్తుంది.

2025 అవార్డుల విభాగాలు:

ఈ సంవత్సరం, అవార్డులు 12 విభాగాలలో ఇవ్వబడతాయి: కళలు మరియు సంస్కృతి, ఎన్జీవో, స్టార్ ఉమన్, స్టార్ కిడ్, వినోదం, విద్య, స్టార్ట్-అప్, హెల్త్ కేర్, ఫుడ్ అండ్ బేవరేజెస్, రిటైల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు క్రీడలు. పైన పేర్కొన్న రంగాలలో విజయం పొంది మరియు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించిన ఒక అచీవర్ మరియు ఒక ఎమర్జింగ్ వ్యక్తిని సన్మానిస్తారు.

నామినేషన్ మరియు ఓటింగ్ ప్రక్రియ:

గత ఎడిషన్ 1,700 నామినేషన్లు మరియు 1,00,000 పబ్లిక్ ఓట్లతో విజయవంతమైన చరిత్రను కలిగి ఉంది. ఈ సంవత్సరం 9 ఆగస్టు నుండి 24 ఆగస్టు 2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్ 2025 జ్యూరీ:

ఈ సంవత్సరం అవార్డుల ప్రదానం చెయ్యడం కోసం గౌరవనీయమైన జ్యూరీ సభ్యుల ప్యానెల్ను కలిగి ఉండడం మాకు గర్వకారణం:

1. శ్రీమతి లక్ష్మీ నంబియార్, స్థాపకులు, సృష్టి ఆర్ట్ గ్యాలరీ
2. శ్రీమతి మీరా షెనాయ్, స్థాపకులు, యూత్4జాబ్స్
3. శ్రీ పి.రఘురామ్, స్థాపకులు, కిమ్స్-ఉషాలక్ష్మి హాస్పిటల్
4. శ్రీ రాజ్ కందుకూరి, సినీ నిర్మాత మరియు దర్శకులు
5. శ్రీ ఎం. వి. రమణ, ముఖ్య కార్యనిర్వహణాధికారి, డా. రెడ్డీస్ ల్యాబ్స్
6. శ్రీ రమేష్ కాజ, సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఐఓ, స్టేట్ స్ట్రీట్.
7. శ్రీ సందీప్ సుల్తానియ, ఆర్థిక కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం
8. శ్రీ షాహ్ అజీమ్ హమీద్, ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఫెయిర్మౌంట్ బిల్డర్స్
9. శ్రీమతి శ్రీవిద్య రెడ్డి గుణంపల్లి, ఉపాధ్యక్షులు, నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్
10. శ్రీ శ్రీనివాస రావు మహంకాళి, పూర్వ ముఖ్య కార్యనిర్వహణాధికారి, టి.హబ్.

మా స్పాన్సర్లు:

మా ప్రధాన స్పాన్సర్లకు మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము - టైటిల్ స్పాన్సర్: ఫెయిర్మౌంట్ బిల్డర్స్, మరియు ప్రిన్సిపల్ స్పాన్సర్: ఫ్రీడం ఆయిల్.

రౌండ్ టేబుల్ ఇండియా - విద్య పట్ల నిబద్ధత:

రౌండ్ టేబుల్ ఇండియా 2024 ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డుల ద్వారా నిధులు సమకూర్చి 4 కొత్త స్కూల్ బ్లాక్లను తెలంగాణలో ప్రారంభించింది, అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. ZPHS అల్వాల్ లో 2 తరగతి గదులు
2. MPPS గర్ల్స్ మల్కాజ్గిరిలో 3 తరగతి గదులు
3. MPPS అల్వాల్ లో 2 తరగతి గదులు
4. MPUPS దేవరఫసల్వాద్ లో 4 తరగతి గదులు

రౌండ్ టేబుల్ ఇండియా 1997 నుండి 3,782 పాఠశాలలలో 9,272 తరగతి గదులను నిర్మాణం చెయ్యడం జరిగింది, ఈ కార్యక్రమం 10.02 మిలియన్ పిల్లల విద్యకు దోహదపడుతోంది.

గ్రాండ్ అవార్డ్స్ నైట్:

రౌండ్ టేబుల్ ఇండియా అవార్డుల వేడుక 28 సెప్టెంబర్ 2025న షెడ్యూల్ చేయబడింది. ఈ వేడుక తెలంగాణ రాష్ట్రము యొక్క ప్రతిభను సన్మానించే మరియు గుర్తించే వేడుక.

నామినేషన్కు ఆహ్వానం:

తెలంగాణ రాష్ట్ర నివాసులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు, పాల్గొనేవారు తమను తాము లేదా ఇతరులనునామినేట్చేయడానికి www.pride-oftelangana.comవెబ్సైట్లో లేదా info@pride oftelangana. com% కు ఇమెయిల్ ద్వారా తమ ఎంట్రీలను సమర్పించవచ్చు. ఈ వేదిక అర్హులైన వ్యక్తుల కఠిన పరిశ్రమ మరియు విజయాలను గుర్తించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని స్తుంది. రౌండ్ టేబుల్ ఇండియా తన కార్యక్రమాల ద్వారా విద్యను ప్రోత్సహించడానికి మరియు సమాజ సేవ చేయడానికి తన నిబద్ధతను కొనసాగిస్తుంది, ప్రైడ్ ఆఫ్తెలంగాణఅవార్డులు మన రాష్ట్రం లోని ప్రతిభ మరియు అంకితభావాన్ని గుర్తించే కీలక వేదిక.

రౌండ్ టేబుల్ ఇండియా గురించిన పరిచయం:

1927లో ఇంగ్లాండ్లోని నార్విచ్లో స్థాపించబడిన రౌండ్ టేబుల్, 52 దేశాలలో 43,000 కంటే ఎక్కువ మంది సభ్యులతో ఒక గ్లోబల్ ఫ్రెండ్షిప్ ఆర్గనైజేషన్గా వృద్ధి చెందింది. భారతదేశంలో, 1957 నుండి రౌండ్ టేబుల్ యాక్టివ్గా ఉంది, 324 కంటే ఎక్కువ టేబుల్స్ మరియు 4,600o సభ్యులతో జీరో-ఓవర్హెడ్ పాలసీకి పేరుగాంచింది. సేకరించిన అన్ని నిధులు దాతృత్వ లక్ష్యాల కోసం, ప్రత్యేకించి వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలల నిర్మాణంపై వెచ్చించేలా %RTI% దృష్టి సారిస్తుంది.

# అమృత్ 2.0 ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 08 :** అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఆలయం వద్ద భక్తులకు, అన్నార్తులకు అన్నదానం తో పాటు స్వీట్లు పంపిణీ.

## 1568 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.




**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1568 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున( వరలక్ష్మి శుక్రవారం) రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, రాజన్న భక్తులకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేటి అన్నదాతలుగా మోటూరి భాగ్యలక్ష్మి- శ్రీనివాస్ దంపతులు, మోటూరి రితిక - అశ్విన్ దంపతులు, అనూష- సంతోష్ దంపతులు, చిన్నారులు అశ్విత, హన్సిక, సుహాసులు, చల్ల మణెమ్మ - సత్తయ్య దంపతులు మరియు శాశ్వత దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, నంది సాయి కుమార్, చల్ల సత్తయ్య, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, మోటూరి శ్రీనివాస్, తాటికొండ పవన్, గంప రాజేందర్, గంప రవి, పిట్టల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వర్షానంతర చర్యలు వేగవంతం చేయండి

## క్షేత్ర అధికారులు, సిబ్బందికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, ఆగస్టు 8, 2025:గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షానంతర చర్యలు వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ క్షేత్ర అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఉదయ నగరంలో వర్ష ప్రభావిత ప్రాంతాలను జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోయినుద్దీన్తో కలిసి పరిశీలించారు.

టోలిచౌకీ ఎక్స్ రోడ్, హకీంపేట్ కేజీఎన్ నల్లా, మోతి దర్వాజా, అహ్మద్ కాలనీ, లంగర్హౌస్ హుడా చెరువు తదితర ప్రాంతాల్లో వర్షం ప్రభావాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

అనంతరం ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్తో కలిసి మల్కం చెరువును పరిశీలించి చెరువు నీటి మట్టాలు, ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించారు.

జీహెచ్ఎంసీ క్షేత్ర అధికారులు, సిబ్బంది నీటి పారుదల, ట్రాఫిక్ పోలీసు, హైడ్రా, జల మండలి, డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయంగా చేసుకుంటూ వర్షానంతర చర్యల్లో భాగంగా నీరు తొలగింపు, సిల్ట్ ,చెత్త తొలగింపు, రోడ్ల భద్రత పరమైన చర్యలను చేపట్టారు.



నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లోకి వెళ్లకూడదని, ప్రత్యామ్నాయ మార్గాలు వినియోగించుకోవాలని ప్రజలకు కమిషనర్ సూచించారు.

క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే జీహెచ్ఎంసి హెల్ప్లైన్ 040-21111111 కి తెలియజేయాలని ప్రజలను కోరారు.

ఈ పర్యటనలో ఈ ఈ లాల్ సింగ్, డీసీ సైఫుల్లా, ఏఎంఓహెచ్ ఇర్షాద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసి కంట్రోల్ రూమ్ ఆకస్మిక తనిఖీ

జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ను కమిషనర్ ఆర్వీ కర్ణన్ శుక్రవారం సందర్శించారు.

వర్షాల నేపథ్యంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఓఎస్డీ అనురాధను ప్రశ్నించారు. వర్ష సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంతో పాటు, ఫీల్డ్ టీంలకు త్వరగా తెలియజేయాలనీ కమిషనర్ ఆదేశించారు.

రియల్-టైమ్ మానిటరింగ్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు

పర్యవేక్షణ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 8 :** వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి తో కలిసి సందర్శించి మందుల నిల్వలు,వార్డులు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరం అయిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. బొప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని తెలిపారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు అంశాలను పరిశీలించి అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించి జ్వర పీడితులను గుర్తించి తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు.సర్వాయిపేట గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి వంటశాల, తరగతి గదులు,విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత,మూత్రశాలలు, హాజరు పట్టిక,పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలు వినియోగించాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహారం నాణ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంపొందించాలని,బడి బయట పిల్లలు,మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు,రిజిస్టర్లు పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత బస్సు కు ఆర్టీసీ సిద్ధం

విశాఖపట్నం రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ సిద్ధమైందని సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు. ఈ పథకం విధివిధానాలపై విజయనగరం జోన్ పరిధిలోని అన్ని జిల్లాల ఆర్టీసీ అధికారులతో విశాఖ ద్వారకా బస్స్టేషన్ ఆవరణలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనుందని చెప్పారు. ఇందుకోసం అదనపు బస్సులను, సిబ్బందిని సమకూర్చుకున్నామన్నారు. ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ.. మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. పల్లె వెలుగు, అలా?ట్ర పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్, సిటీఆర్డినరీ, మెటో ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ఆంధ్రప్రదేశ్కు చెందినవారై ఉండాలని.. ప్రభుత్వ గుర్తింపు కార్డులైన ఆధార్కార్డు, ఓటరు కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ఆర్టీసీకి త్వరలో 1,050 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని.. డీజిల్ బస్సుల స్థానంలో క్రమేపీ ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు.

# కేసీఆర్ ఫ్యామిలీ..అలీబాబా 40 దొంగల ముఠా అందులో కొత్త ప్రభాకర్ రెడ్డి ఓ సభ్యుడు

రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్ కుటుంబం
దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు
కానీ వాళ్ళంతా ప్రతివ్రత లేరు అన్నట్టు
మాట్లాడుతున్నారు
. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు
ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్
లు కేసీఆర్ కుటుంబ సభ్యులు
అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు
మాట్లాడుతున్నారు
. అలీ బాబా నలభై దొంగల కు కేసీఆర్
కుటుంబానికి తేడా లేదు
కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస
. కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా..
అది నా బలహీనత
కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా
వేయలేవు
.జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు
నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది
నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు
పంచే వాణ్ణి
నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా...
జనం కి పంచుతా
నీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు
కూడా పనికి రావు నువ్వు
కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి ఫైర్
నీవెంత... నీ జీవితం ఎంత..?
నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు
.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే
డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం
నాకేశారు..నాశనం చేశారు
జగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా
మాట్లాడు
గరిబుల చుట్టూ నేను తిరుగుత
ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు
కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్
తెచ్చుకోవాలి
ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు
నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు
నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి
కాదు
అలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడు
కాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న..
30 వేల కోట్లు తినేసి ఉంటారు
హరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే
పడుకున్నాడు
దమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు
దొంగలు మీరు.. నిందలు మాకా..?
ఫాల్త్ మాటలు మాట్లాడుతున్నావు
మీ పార్టీ తిరుగ మాది ప్రైవేటు కంపెనీ
అనుకున్నావా..?
ఔటర్ లీజుకు ఇచ్చి అందులో కొడితివి
అప్పులు తెచ్చి... అప్పుల్లో కూడా కమిషన్ కూడా
కొట్టేశారు
ఎవ్వడు అట్లా చేయడు...కానీ %దీ=నా% వాళ్లు
చేశారు
ఇసుక మాఫియం..అడ్డగోలుగా సంపాదించారు
. లిక్కర్...పెద్దమ్మ గుడి కమాన్ నుండి
మొదలుపెడితే మాదాపూర్ దాకా రోడ్డుకు లెఫ్ట్..
రైట్ రాత్రి 2 గంటల వరకు లొల్లి
. పబ్బు.. లిక్కర్ దందా నే
. నేను పోలీసులను అడిగితే కేటీఆర్
బావమరిది....సంతోష్ లది అని చెప్పారు
రోడ్డుకు లెఫ్ట్ కేటీఆర్ బామ్మర్ది .. రైట్ సంతోష్
సుట్టాలది దందా..?
నువ్వు మొగోడివ్ ఐతే....దీనిపై మాట్లాడు
. కేసీఆర్ నీ తిట్టాలని లేకుండే ఇవాళ
. కానీ ప్రభాకర్ రెడ్డి నన్ను తిట్టి... కేసీఆర్ నీ
తిట్టించావు
.కేసీఆర్ కూతురు ది పెద్ద దుకాణం
. ఢిల్లీ లో దుకాణం తెరిచింది
. కేజ్రీవాల్ కథ ముగించేసింది
. డాన్ ల కంపనీ అయ్యింది కేసీఆర్ కుటుంబం
అంత
కాంగ్రెస్ వాళ్ళు దోచుకోవడానికి ఏముంది...
ఏం మిగిల్చిండు కేసీఆర్
భూ కబ్జా లో కేసీఆర్ కుటుంబం ఎక్స్ పర్ట్
. చెరువులు కూడా మిగిల్చలేదు
. రేవంత్ రెడ్డి నీ ఎంత సతాయించారు ఈ
కొడుకులు
. రేవంత్..జగ్గారెడ్డి ఇద్దరిని సతాయించారు
కేసీఆర్
. మేము ఇద్దరం కేసీఆర్ కుటుంబానికి ......
కాబట్టు
. రేవంత్ అలా చేస్తే హార్ట్ ఎటాక్ లు వస్తాయి
రేవంత్ రెడ్డి బెడ్ రూం లకు జోరించారు
పోలీసుల
నీ ఇంట్లో పోలీసులు జొర్రితే ఎట్లా ఉండేది
మీకు
. కేసీఆర్ చేసిన దౌర్జన్యం లో రేవంత్ జీరో
కూడా చేయడం లేదు
. రేవంత్ మిమ్మల్ని
కొడుతున్నాడా...తిడుతున్నాడా..?




కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు..
మొగోడివ్ అనిపించుకో
నేను పంచడం లో మొగొన్ని
కేసీఆర్ అరాచకాలు బయటా పెట్టాలని రేవంత్
ఆలోచన కాంగ్రెస్ లైన్ అది
. బీజేపీ వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు
. సమస్త మతాల కాపాడేది రాహుల్ గాంధీ
కుటుంబం గాంధీ కుటుంబం నీ బీజేపీ వెంట
పడుతూనే ఉంది కరెన్సీ మీద గాంధీ బొమ్మ
లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్
బీజేపీ వాళ్ళది అంత బ్లాక్ మెయిల్ దందా
ఎవడు ఎప్పుడూ దొరుకుతాడా అని చూస్తా

## వర్ష బాధితులను ఆదుకోండి – కార్తీక్ రెడ్డి



భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి మణికొండలో నిన్న కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన కాలనీల లోనీ ప్రజలు ఎదుర్కున్న ఇతి బాధలను తెలుసు కోవడానికి శుక్రవారం రోజున పర్యటించడం జరిగినదని పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేసినారు, నీట మునిగిన ఇళ్లను, రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతలను సందర్శించి బాధితులతో మాట్లాడారు, పలు చోట్ల బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఇళ్లలోకి వరద నీరు వచ్చి సర్వం కోల్పోయారని, ప్రభుత్వం తక్షణమే తగిన పరిహారం అందించాలన్నారు. గత



బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ఇట్టి వర్ష బాధితులకు 10 వేలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు మరియు బాధితులకు అండగా తమ పార్టీ శ్రేణులు నిలబడ తాయని ఆయన అన్నారు. ఆ దరిమిలా స్థానికంగా ప్రఖ్యాతి గాంచిన శివాలయంకు చెందిన ప్రహారీగోడ పడిపోవడం వలన ఇళ్ళు కూలడం, అదృష్ట వశాత్తూ ప్రాణనష్టం జరుగలేదు కానీ కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు అల్లాడు తున్నారని వారికి ప్రభుత్వం తరపున తగిన పారితోషికం ఇవ్వాలని, మిగిలిన ఆలయ ప్రహారీగోడ ఎప్పుడూ కూలుతుందో అని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు, పరిష్కార మార్గంగా మునిసిపల్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. హెచ్.ఎం.డీ.ఏ లేఔట్ ప్రకారం అలకాపూర్ లో గల ప్రతి రహదారి ప్రక్కన నీటి పారుదలకు గాను స్ట్రాం వాటర్ డ్రైన్ కాలువ కట్టడం కొన్ని చోట్ల కబ్జాకు గురి కావడం, డ్రైనేజ్ వ్యవస్థ ఏమో సరిగా లేనందువలన నీటి పారుదల సక్రమముగా లేక చాలా చోట్ల వర్షపు నీరు అపార్ట్మెంట్ల లోకి రావడం మూలాన ప్రజలు నానా ఇబ్బందుల పాలవడం జరిగినదని, అదే మాదిరీ పందెం వాగు ప్రక్కన గల ఈ.వీ.వీ కాలనీ లోని అపార్ట్మెంట్ స్థానికులకు కలిగిన అసౌకర్యాలకు పూర్తి బాధ్యత స్థానిక మున్సిపాలిటీ అధికారులు మరియు గత కౌన్సిల్ ప్రజా పరిపాలన గావించిన ప్రతినిధులు అన్న విషయం జగమెరిగిన సత్యం అని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చింతించడం జరిగినది. ఇక ముందు ప్రజల సోకర్యార్థం ప్రణాళికా బద్దంగా పనులు చేపట్టాలని, బిన్నంగా నామ మాత్రంగా పనులు సాగితే పర్యవేక్షించే అధికారులపై చర్యలు తీసుకోవాలని మణికొండ మునిసిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నామని తెలియపరచారు.

## ఇంజినీరింగ్ సీట్లపై విచారణ చేపట్టాలి

హైదరాబాద్ ఇంజనీరింగ్ సీట్ల కౌన్సిలింగ్ లో జరిగిన అవకతవకల పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. గర్ల్స్ కోటా సీట్లను బాయ్స్ కు ఎలా కేటాయిస్తారని బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామ కృష్ణ ప్రశ్నించారు. హైదరాబాద్ కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులతో కలిసి రామకృష్ణ మాట్లాడారు. ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ కన్వీనర్ కోటాలో ఓపెన్ గర్ల్స్ కోటా కింద కేటాయించాల్సిన సీట్లను అబ్బాయిలకు కేటా యించడం విద్యామండలి అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. దీనివల్ల వేలాది మంది అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యార్థినులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరా రు. ఇంజనీరింగ్ కళాశాల ఫీజు విత్ డ్రా ఆగస్ట్ 2వ తేది ఉండగా ఆగస్ట్ 23వ తేదీ వరకు పొడగిం చాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, కిరణ్, అర్జున్, వరుణ్, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న..సత్యం శ్రీరంగం

### అమ్మవార్ల దయతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి..




**కూకట్పల్లి (ప్రజబలం ) ఆగస్టు 08:** బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యాహవచనం, అభిషేకాలు, హెూమాలు,శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణ వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం --- సి.పి.ఎం

బేతంచర్ల, బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదమని, పౌరుల ఓటు హక్కును ప్రశ్నించి నిబంధనలు ఇందులో ఉన్నాయని, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్ లు ఆరోపించారు. ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తూ స్థానిక బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు సంజీవ నాయుడు, రామాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖరు లు మాట్లాడుతూ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం అని కానీ హోం మంత్రి ఆదేశాలతో ఓటర్ లిస్టులను మార్చేసి లక్షలాదిమందికి ఓటు హక్కును నిరాకరించి బిజెపికి రాజకీయ లబ్ధి చేకూర్చాలని పథకం ఇది అని వారు విమర్శించారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగబోతున్న బీహార్లో ఈ ప్రత్యేక సునిశిత పరిశీలన లక్ష్యం ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడం మాత్రమే కాదు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మతతత్వ అజెండా అమలులో కీలక పరిణామం చోటు చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎస్ఐఆర్ బీహార్ మాత్రమే కాదు దేశమంతటా అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణ ను(సిఎఎ), జాతీయ పౌరసత్వ రిజిస్టర్(ఎన్ ఆర్ సి) చట్టాలను ఎస్ఐఆర్ పేరుతో దొడ్డి దారిన అమలు చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుని బిజెపి మద్దతు అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. రేపు దేశమంతా బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పరిశీలన చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఉత్తర్వులు ఇచ్చిందని, బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) లు ఫారాలను ఇంటింటికి పంపించేసి ఓటర్లు భర్తీ చేసిన తర్వాత సేకరించి పరిశీలిస్తారని, పై స్థాయి అధికారులు వాటిని మరోసారి పరిశీలించి నిర్ధారిస్తారని, ముసాయిదా ఓటర్ జాబితాలను 2025 ఆగస్టు1 లోగా ప్రచురించి, తుది జాబితాను 2025 సెప్టెంబర్ 30లోగా సిద్ధం చేస్తామని ఆ ఉత్తర్వుల్లో చెప్పారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్ల పై పెట్టడమంటే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు నిరాకరించడమేనని వారు విమర్శించారు. ఓటర్ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందే బీహార్ లో పెద్ద ఎత్తున విదేశీ ఓటర్లు ఉన్నట్లు బయటపడ్డాయని కొన్ని మీడియా సంస్థలు, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించారని, ఈ ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఖండించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎస్ ఐ ఆర్ మీద సుప్రీంకోర్టులో వేసిన కేసును విచారించిన ధర్మ శాసనం ఓటర్ ధ్రువీకరణకు ఎంచుకున్న 11 పత్రాలలో ఆధార్ కార్డు, ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటర్ కార్డు, రేషన్ కార్డులు ఎందుకు లేవని, ఇప్పుడు ఎందుకు ఈ విచారణ చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. అయినా ఎన్నికల సంఘం ప్రజాభిప్రాయాన్ని, ప్రతిపక్షాల అభ్యంతరాలను లెక్కచేయకుండా తన దారిలో తాను పోతుందని, బిజెపి దాన్ని కి వత్తాసు పలుకుతుందని వారు ఆరోపించారు. ఈ లోగా ప్రజల్లో మత దురభిప్రాయం వ్యాప్తి చేయడానికి విదేశీ ఓటర్లు ఉన్నారనే ప్రచారం పెద్ద ఎత్తున మతతత్వ శక్తులు చేస్తున్నాయని వీటిని తిప్పి కొట్టేందుకు ప్రజలంతా ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకించాలని రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ను ప్రయోగించి ఈసీని అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను కోట్లలో చేర్చి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్షలలో తొలగించే ప్రయత్నం జరిగాలా చేస్తుందని, కేంద్రంలో అధికారం రావడానికి, మిగతా రాష్ట్రాలలో అనుకూలంగా కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేందుకు అనేక కుయుక్తులను పన్నుతుందని ఈ విధానాన్ని వ్యతిరేకించి ప్రజలంతా బిజెపి ప్రభుత్వం అనుసరించే పన్నాగాని తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మద్దిలేటి స్వామి, ఖాజా భాష, సిపిఎం పార్టీ కార్యకర్తలు రామాంజనేయులు, మధుబాబు, రామకృష్ణ, రాజు, జలంధర్, హరికృష్ణ, శ్రీను, ప్రసాద్, శంకర్, కాశన్న, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## నిండు కుండలా మారిన హుస్సేన్ సాగర్
## దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసిన



హైదరాబాద్ ఆగస్టు 8: గురువారం రాత్రి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. దీంతో హైదరాబాద్ నగరం నలు వైపులా వరద పోటెత్తింది. కూకట్‌పల్లి, ఖైరతాబాద్, బేగంపేట్ వైపు నుంచి వరద నీరు భారీగా హుస్సేన్ సాగర్‌కు వచ్చి చేరింది. దీంతో హుస్సేన్ సాగర్ నిండు కుండలా మారింది.హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 514 మీటర్లు కాగా, శుక్రవారం ఉదయం 11 గంటలకు సాగర్ నీటిమట్టం 513.63 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం హుస్సేన్ సాగర్‌కు 1234 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఔట్ ఫ్లో 1523 క్యూసెక్కులుగా ఉంది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు

# జిల్లాలోని విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచిన అధికారులు.




**ఆగస్టు 08, 2025-నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో, అధికారులు బ్యాంకు ఖాతాలు తెరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 350 బ్యాంకు ఖాతాలు తెరిచి, విద్యార్థినులకు అందివ్వడం జరిగింది. ఇదివరకే సారంగాపూర్ మండలంలో ఎస్బిఐ, టిజిబి బ్యాంకుల సహకారంతో 500 ఖాతాలు తెరిపించినట్లు చెప్పారు

## కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల ఆడబిడ్డ జ్యోతి
## కేటీఆర్ కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన సోదరీమణులు

ప్రభుత్వం మా భూములు గుంజుకొని మా భర్తను జైలుకు పంపి అన్ని వైపులా దాడులు చేస్తుంటే కేటీఆర్ అన్న లెక్క నిలబడ్డాడు
నిండు గర్భిణీగా ఉన్న నా యొక్క క్షేమాలన్నీ చూసుకున్నాడు
నా బిడ్డకు మేనమామ లెక్క భూమి నాయక్ అని పేరు పెట్టిండు
కేటీఆర్ నాకు దేవుడు ఇచ్చిన అన్న అని తెలిపిన లగచర్ల ఆడబిడ్డ జ్యోతి
రాష్ట్రంలో ఆపదలో ఉన్న ఆడబిడ్డలు అందరికీ కేటీఆర్ ఒక అన్నగా నిలబడుతున్నాడు అని తెలిపిన గిరిజన సోదరీమణులు



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుండి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు ఈ రాఖీ కట్టామని వారు తెలిపారు.కొడంగల్ మండలం, లగచర్ల గ్రామం, రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు ఈరోజు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణీగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన సమయంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.
రాఖీ కట్టిన సందర్భంగా జ్యోతి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ప్రభుత్వం మా భూములు లాక్కొని అన్ని వైపుల నుంచి దాడులు చేసి, మా కుటుంబ సభ్యులను జైల్లో పెడితే, నిండు గర్భిణీగా ఉన్న నాకు కేటీఆర్ అన్న అండగా నిలబడ్డారు. దగ్గరుండి నా బాగోగులు చూసుకున్నారు. నా ఆరోగ్యంతో పాటు నా ప్రసవం వరకు, నా బిడ్డ 'భూమి నాయక్' యోగక్షేమాల కోసం ఒక సొంత సోదరుడిలా అన్ని బాధ్యతలు తీసుకున్నారు" అని జ్యోతి కన్నీళ్లు పెట్టుకున్నారు. కేటీఆర్ మేనమామలా తన బిడ్డకు పేరు పెట్టారని జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్ తనకు దేవుడు ఇచ్చిన సోదరుడని ఆమె అన్నారు. కేవలం తమకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన అన్నలా ఆదుకుంటారని, అలాంటి కేటీఆర్‌కు, ఈరోజు ఆయన ఇంటికి వచ్చి రాఖీ కట్టడం తమకు చాలా సంతోషంగా ఉందని జ్యోతి తెలిపింది.

# స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్లు అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారం ఆరోగ్య పాఠశాల రెండవ విడత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా స్వయంగా పరిశీలించారు.
విద్యార్థుల ప్రదర్శనలు సృజనాత్మకత, అవగాహన , ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ "స్టూడెంట్ చాంపియన్" లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు (సర్టిఫికేట్లు) అందజేశారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు మార్గదర్శకంగా మారతారని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.
అన్ని మండలాల , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయకర్తలు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.
ఆరోగ్య పాఠశాల ఆరు సూత్రాలు (Health Promoting School - 6 Key Principles) విధిగా విద్యార్థుల్లో ఆరోగ్య



చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా schools ఈ 6 సూత్రాలను అమలు చేయాలి:
1. ఆహార భద్రత , పోషకాహారం
విద్యార్థులకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందించటం. హెల్తీ టిఫిన్, %జీబఅని టశీశీn% నివారణపై అవగాహన కల్పించటం.
2. హైజీన్ ,పరిశుభ్రత
వ్యక్తిగత , పాఠశాల పరిశుభ్రత పాటించడం. చేతులు కడుక్కోవడం, శుభ్రమైన వాతావరణం కల్పించడం మొదలైనవి.
3. ఫిజికల్ ఆక్టివిటీ %ఃు% ఆరోగ్యకరమైన జీవనశైలి
విద్యార్థులలో రోజువారీ వ్యాయామం, క్రీడలు, యోగా వంటి శారీరక చురుకుదనాన్ని ప్రోత్సహించడం.
4. నలుగురితో మంచి సంబంధాలు %-% మానసిక ఆరోగ్యం
విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడడం, వారిలో నమ్మకం, నైతిక విలువలు, మానసిక మద్దతును పెంపొందించడం.
5. ఆరోగ్య సేవలు , తక్షణ వైద్యసేవలు
అవసరమైన ఆరోగ్య తనిఖీలు (health check-ups), ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం.
6. పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య విద్య
పర్యావరణ శుభ్రత పై అవగాహన కల్పించడం, వృక్షారోపణ, ప్లాస్టిక్ వినియోగం నివారణ వంటి అంశాలపై విద్యార్థులలో చైతన్యం తీసుకురావడం.
ఈ 6 సూత్రాలు ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి పిల్లలలో ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రమేష్ పైన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## బీ ఆర్ ఎస్ ఖైరతాబాద్ ఇంచార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి



సీఎం రమేష్ పైన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాము
బీజేపీలో బిఆర్ఎస్ విలీనం అవుతుందని సీఎం రమేష్
అబద్దాలు చెప్పారు
సారా వ్యాపారంతో సీఎం రమేష్ వందలకోట్లు సంపాదించారు
ఫోర్జరీతో సీఎం రమేష్ బ్యాంకులకు 450 కోట్లు ఎగ్గొట్టారు
ఆంధ్రా బ్యాంకుకు సీఎం రమేష్ 70 కోట్లు ఎగ్గొట్టారు
సీఎం రమేష్ టీడీపీలో రాజ్యసభ సభ్యుడిగా వుండి ఈడీ దాడులు జరిగితే భయపడి బీజేపీలో చేరారు
ఎమ్మెల్సీ కవితకు బెయిల్
ఎప్పుడో వచ్చింది
సీఎం రమేష్ కేటీఆర్ పై అవాకులు చెవాకులు పేలుతున్నారు
రేవంత్ రెడ్డి స్క్రిప్టును
సీఎం రమేష్ చదువుతున్నారు
ఫోర్త్ సిటీలో సీఎం రమేష్ కు రేవంత్ రెడ్డి 1600 కోట్ల కాంట్రాక్టు ఇచ్చారు
తెలంగాణలో సింగిల్ డిజిట్ ఉన్న బీజేపీలో



బిఆర్ఎస్ విలీనం కాదు
కంచెగచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బ్రోకర్ గా సీఎం రమేష్ ఉన్నారు
పది సంవత్సరాల్లో తెలంగాణాపై కన్నెత్తి చూడని వాళ్ళు తెలంగాణపై పెత్తనం చేస్తున్నారు
తెలంగాణను 20మంది సీమాంధ్ర పెట్టుబడుదారులు దోచుకుంటున్నారని
కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు
కాంట్రాక్టుల కోసం సీఎం రమేష్ బిఆర్ఎస్ పై విమర్శలు చేస్తున్నారు
సీఎం రమేష్ పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలి
సీఎం రమేష్ మరోసారి వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
సీఎం రమేష్ పై గతంలో జూబ్లీహిల్స్ పీఎస్ లో ఫోర్జరీ కేసుఉంది
సీఎం రమేష్ మాట్లాడగానే బండి సంజయ్ కేంద్రమంత్రి అని విలువలు లేకుండా మాట్లాడుతున్నారు
తన షెల్టర్ కోసం సీఎం రమేష్ బీజేపీ ఆశ్రయం పొందారు
హైదరాబాద్ లో మంచిగా ఉండాలంటే,హైదరాబాద్ లో తిరగాలంటే సీఎం రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలి

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com